



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

సంపుటి: 3 సంచిక: 271, పేజీలు - 09

బుధవారం, జనవరి 10, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati





## మళ్లీ జిల్లాల పునఃవ్యవస్థీకరణ

### - ఎన్ని జిల్లాలు ఎగిరిపోతాయో.?




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మళ్లీ జిల్లాల పునఃవ్యవస్థీకరణ అంశం తెరపైకి వచ్చింది. గత బీఆర్ఎస్ సర్కార్ రాజకీయ అవసరాల కోసం పది జిల్లాలో ఏర్పడిన తెలంగాణలో పాత జిల్లాలను చలువలు పలువలుగా చీల్చేసింది. పదికి అదనంగా 23 జిల్లాలు మొత్తం 33 జిల్లాలుగా మార్చేసింది. ఇక రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటు కూడా అస్తవ్యస్తంగా జరిగింది. పదేళ్ల తర్వాత తెలంగాణలో తొలిసారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ జిల్లాల పునర్ వ్యవస్థీకరణపై సమీక్ష చేయాలని భావిస్తోంది. సుప్రీంకోర్టు రిటైర్డ్ జడ్జితో కమిషన్ ఏర్పాటు చేయాలని భావిస్తోంది. కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, మండలాల ఏర్పాటులో జరిగిన లోపాలను సవరించి శాస్త్రీయంగా, పాలనా యోగ్యంగా జిల్లాలను విభజించాలని భావిస్తోంది.

#### కొడుకు కోసం ఒకటి.. బిడ్డ కోసం ఇంకోటి.. లక్కీ నంబర్ కోసం మరోటి..

తెలంగాణను పదేళ్లు పాటించిన బీఆర్ఎస్ సర్కార్ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలన్న ఉద్దేశంతో జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేపట్టింది. పాత 10 జిల్లాలను ఇష్టానుసారంగా అశాస్త్రీయంగా విభజించింది. కొడుకు కోసం ఒక జిల్లా బిడ్డ కోసం మరో జిల్లా తన లక్కీ నంబర్ కలిసి వచ్చేలా ఇంకో జిల్లా రాజకీయ అవసరాల కోసం కొన్ని ప్రతిపక్షాలను బలహీన పర్చేందుకు కొన్ని జిల్లాలు ఏర్పాటు చేశారు. వాస్తవానికి తెలంగాణలో అప్పటి వరకు 10 నుంచి 15 జిల్లాల డిమాండ్ మాత్రమే ఉంది. కానీ, తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఏళ్లుగా డిమాండ్ ఉన్న జిల్లాలతోపాటు తన రాజకీయ అవసరాలు, ఇతర కారణాలతో మరో ఎనిమిది జిల్లాలు కొత్తగా ఏర్పాటు చేశారు.

#### రెవెన్యూ డివిజన్లు, మండలాలు కూడా..

ఇక జిల్లాలతోపాటు రెవెన్యూ డివిజన్లు, మండలాలను కూడా అశాస్త్రీయంగా విభజించారు. డిమండ్ లేకపోయినా కేవలం రాజకీయ అవసరాల కోసమే మండలాలను ఏర్పాటు చేశారు. తెలంగాణలో మొదట 37 రెవెన్యూ డివిజన్లు ఉండగా వాటిని 74కు పెంచారు. క మండలాలు 464 ఉండగా, వాటిని 607కు పెంచేశారు. నాలుగైదు గ్రామాలను కలిపి కూడా ఒక మండలం ఏర్పాటు చేసేశారు. ఇక జిల్లాల విషయానికి వచ్చేసరికి ఒకటిన్నర, రెండు నియోజకవర్గాలను కలిపి జిల్లాలు ఏర్పాటు చేశారు.

#### అస్యవ్యస్థంగా ఇన్‌చార్జి మంత్రుల వ్యవస్థ

ఇక తెలంగాణలో ఇన్‌చార్జి మంత్రుల వ్యవస్థను కూడా కేసీఆర్ సర్కార్ నిర్వీర్యం చేసింది. ఇద్దరు ఎమ్మెల్యేలకు ఒక జిల్లా అన్నట్లుగా జిల్లాలను విభజించిన కేసీఆర్ జిల్లా పరిషత్ మీటింగులు జరిగినా, జిల్లా సమీక్ష సమావేశాలు జరిగినా వాటికి ప్రాధాన్యం లేకుండా చేశారు. అసెంబ్లీ నియోజకవర్గాలు కూడా రెండు మూడు జిల్లాల్లో కలిపి ఉండడంతో ఎమ్మెల్యే కూడా రెండు మూడు జిల్లాల్లో జరిగే సమావేశాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఇక మండలాలు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినా వాటికి సరిపడా భవనాలు లేవు, పాత భవనాల్లో, అద్దె భవనాలతో నెట్టుకొస్తున్నారు. సిబ్బంది అంతంతే. వీటిపై దృష్టిపెట్టిన కాంగ్రెస్ సర్కార్ శాస్త్రీయంగా జిల్లాలను పునర్‌వ్యవస్థీకరించేందుకు సిద్ధమవుతోంది.

#### జిల్లాలు ఎన్నవుతాయి.?

పది జిల్లాల తెలంగాణను సీఎం కేసీఆర్ లక్కీ నంబర్ 6 వచ్చేలా 33 జిల్లాలుగా మార్చేశారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ శాస్త్రీయంగా పాలనా

6లో ▶

## అమెరికాకు అందని జాబిలి

### - చంద్రుడిపైకి దిగాలన్న అమెరికా ఆశలు గల్లంతు
### - 50 ఏళ్ల తర్వాత చేపట్టిన ప్రయోగం ఫెయిల్

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) అమెరికా నుంచి దాదాపు 50 ఏళ్ల తర్వాత చంద్రుడిపైకి ఒక ల్యాండర్‌ను పంపించాలని ఓ ప్రైవేటు కంపెనీతో కలిసి అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ - నాసా చేసిన ప్రయోగం దాదాపు ఫెయిల్ అయింది. ఇంధన లీకేజీ కారణంగా

6లో ▶



## ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు నోటీసులు

### - కేసీఆర్ సర్కార్ ఒప్పందాలను తవ్వుతున్న సర్కార్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణలో ఏర్పాటైన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గేర్ మార్చింది. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్న ఒప్పందాలపై దృష్టి సారించింది. అవకతవకలు చోటు చేసుకున్నట్లుగా అనుమానించిన ప్రతి ఒప్పందంపైనా ఆరా తీయడం మొదలు పెట్టింది. ఈ క్రమంలో ఫార్ములా-ఈ రేస్ అగ్రిమెంట్లను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇదివరకే రద్దు చేసిన విషయం తెలిసిందే.

6లో ▶

## ఓ సంస్థ లబ్ధి కోసమే ఫార్ములా ఈ రేసింగ్

### - మనకి ఏ యూజ్ లేదన్న భట్టి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ లో గతేడాది నిర్వహించిన ఫార్ములా ఈ రేసింగ్ ఒప్పందానికి సంబంధించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శలు చేశారు. ఆ ఈవెంట్ అనేది ఓ కంపెనీకి లబ్ధి చేకూర్చడం కోసమే పెట్టారని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని పచ్చిగా అమ్మకానికి పెట్టిందని భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఫార్ములా రేసుతో రాష్ట్రానికి వచ్చే లాభం ఏమీ లేదని ప్రశ్నించారు. మంగళవారం భట్టి విక్రమార్క సచివాలయంలో ఈ అంశంపై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ కంపెనీకి లబ్ధి చేయడం కోసమే ఫార్ములా రేసు నిర్వహించారని దాన్ని వ్యాపార సూత్రాలకు విరుద్ధంగా నిర్వహించారని ఆరోపించారు. ఈ రేసుకు రూ.110 కోట్లు కట్టారని ఇప్పుడు తాము ఫార్ముల ఈ-రేసు రద్దు చేయడంపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని భట్టి విక్రమార్క అన్నారు. ఫార్ములా ఈ రేసింగ్ రద్దు కావడంపై మాజీ మంత్రుల వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని అన్నారు. ప్రభుత్వంపై ప్రజలకు ఎన్నో ఆశలు ఉన్నాయని ప్రతిపైసా ప్రజల అవసరాల కోసం మాత్రమే తాము ఖర్చు చేస్తామని వివరించారు. గత ప్రభుత్వ తప్పిదాలను తాము కచ్చితంగా సరిచేస్తామని అన్నారు. తప్పుడు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క హెచ్చరించారు

6లో ▶

## స్వర్ణయుగం కోసం నాతో కలిసి రండి

### - ఆళ్లగడ్డలో యువతకు చంద్రబాబు పిలుపు

- నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో రా కదలిరా సభ
- జనసునామీ చూసి తాడేపల్లి పిల్లి వణుకుతోందని వ్యంగ్యం
- అనర్హులను అందలం ఎక్కించి బాధలు పడుతున్నామని వెల్లడి
- వచ్చే ఎన్నికలతో అందరి కష్టాలు తీరతాయని స్పష్టీకరణ



నంద్యాల (ప్రశ్న న్యూస్) నంద్యాల జిల్లా ప్రజల ఉత్సాహం చూస్తోంటే వైసీపీ పతనం ఖాయమనిపిస్తోందని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. జన సునామీ చూసి తాడేపల్లి పిల్లి వణుకుతోందన్నారు. ఆళ్లగడ్డలో నిర్వహించిన 'రా.. కదలిరా' బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగించారు. నంద్యాల జిల్లాలోని అన్ని స్థానాలలో టీడీపీ గెలవబోతోందన్నారు. యువత నిరుద్యోగులుగా మారారు. ఎక్కడ చూసినా విధ్వంసక పాలన. రాష్ట్రానికి మళ్లీ స్వర్ణయుగం రావాలని ఆకాంక్షించారు. రాతి యుగం వైపు వెళ్తారా? స్వర్ణ యుగం కోసం నాతో వస్తారా? అని ప్రజలను చంద్రబాబు ప్రశ్నించారు. నందికొట్కూరుకు రూ.650 కోట్లతో మెగా సీడ్ పార్క్ తేవాలనుకున్నాం కానీ జగన్ ఆపేశారన్నారు. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కును అటకెక్కించారు.

6లో ▶

## ఈసీని కలిసిన చంద్రబాబు పవన్ కల్యాణ్

### - ఓటర్ లిస్ట్‌పై ఫిర్యాదు



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్‌లో ఓటర్ లిస్టులో తప్పులు ఉన్నాయని వాటిపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా రాష్ట్ర అధికారులు పట్టించుకోలేదని ఎన్నిక సంఘానికి టీడీపీ, జనసేన అధినేతలు ఫిర్యాదు చేశారు. ఈ ఉదయం ఈసీతో సమావేశమైన చంద్రబాబు, పవన్ కల్యాణ్ చర్యలు తీసుకోవాలని లిస్ట్ సరిచేయాలని సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు రాష్ట్రంలోని ఓటర్ల లిస్టులో జరుగుతున్న అక్రమాలు, ఎన్నికల సిబ్బంది నియామకంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. అన్ని విషయాలు చాలా స్పష్టంగా వివరించామని తమ వాదనను సుదీర్ఘంగా వివరించామన్నారు. అన్నింటికి రుజువులు ఇచ్చామని పేర్కొన్నారు చంద్రబాబు.

#### ప్రజాస్వామ్యం ఖూనీ

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఇక్కడ వైసీపీ నేతలు, ప్రభుత్వం చేస్తోందని ఫిర్యాదు చేశామన్నారు చంద్రబాబు. తమపై, తమ కార్యకర్తలపై అనవసరమైన కేసులు పెట్టి వేధిస్తున్న విషయాన్ని కూడా ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. ఎన్నికల్లో పని చేయకుండా ముందస్తుగా ఇలాంటి కుట్ర చేస్తున్న విషయాన్న వివరించామన్నారు.

#### దొంగ ఓట్లు చేర్చే కుట్ర

పార్టీలతో సంప్రదాయబద్ధంగా ఎన్నికల్లో పని చేస్తున్న వ్యవస్థలను కూడా నాశనం చేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందన్నారు చంద్రబాబు. ఇన్నాళ్లూ ప్రజలకు అన్యాయం చేస్తూ వచ్చన ప్రభుత్వం ఇప్పుడు ప్రజల్లో వ్యతిరేకత చూసి ఓట్లు తొలగించే కుయుక్తులకు సిద్ధమైందన్నారు. ఉన్న ఓట్లు తీసేసి దొంగ ఓట్లు చేసేందుకు ఫామ్ 6 ద్వారా దరఖాస్తు చేస్తోంది వివరించినట్టు తెలిపారు. వీటికి ఉదాహరణగా చంద్రగిరిలో ఫామ్ 6 కింద లక్షా 15 వేలు ఓట్లు చేర్చే ప్రయత్నం చేశారని తెలిపారు. ఇందులో 33 వేల ఓట్లు చేర్చేందుకు కిందిస్థాయి సిబ్బంది ఓకే చెప్పేశారని తెలిపారు. వీటిని రుజువులతో ఈసీకి ఇచ్చినట్టు పేర్కొన్నారు.

6లో ▶

## వైసీపీ మూడో జాబితాపై కసరత్తు

### - సీటు ఉండేదెవరికి.? ఊడేదెవరికి.?

అమరావతి (ప్రశ్న న్యూస్) వైనాట్ 175 లక్ష్యంగా నియోజకవర్గ ఇంఛార్జ్‌ల మార్పులు చేర్పులు చేస్తోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. ఇప్పటికే రెండు జాబితాలు విడుదల చేసింది. మొదటి జాబితాలో 11 మంది, రెండో జాబితాలో 27 మంది కలిసి మొత్తం 38 స్థానాల్లో ఇన్‌ఛార్జ్‌లను ప్రకటించింది. ఈ రెండు జాబితాల్లో కొందరు సిట్టింగ్‌ల సీట్లు గల్లంతు కాగా మరికొందరికి స్థానచలనలం కలిగింది. మరో 29 స్థానాలకు ఇన్‌ఛార్జ్‌లను

6లో ▶



## కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించండి

### - హైకోర్టు సీజేకు తెలంగాణ సర్కార్ లేఖ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరంపై న్యాయవిచారణ చేయిస్తామని అసెంబ్లీ వేదికగా ప్రకటించారు సీఎం రేవంత్ రెడ్డి. ఆ మేరకు హైకోర్టు చీఫ్ జస్టిస్ కు ప్రభుత్వం నుంచి లేఖ వెళ్లింది. మేడిగడ్డపై జ్యుడిషియల్ ఎంక్వైరీకి సిట్టింగ్ జడ్జిని కేటాయించాలని ప్రభుత్వం అధికారికంగా లేఖ ద్వారా కోరింది. ప్రాజెక్టు నిర్మాణంలో కీలక వ్యక్తి ఎవరు.? ఏం చేశారు.? కాంట్రాక్టు ఎలా ఫైనల్ అయ్యింది.?

6లో ▶

## ఖమ్మంలో వర్గ పోరాటంతోనే పరాజయం

### - ఇకనైనా మారాలని సమీక్షలో నేతలకు కేటీఆర్ సూచన



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ ఎన్నికల్లో ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్ప బీఆర్ఎస్ పార్టీని ప్రజలు తిరస్కరించలేదని కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన నియోజకవర్గాల సమీక్షలో భాగంగా ఖమ్మం పార్లమెంట్

6లో ▶

## హామీలు అమలు చేయకుండా కాలయాపన

### - రేవంత్ పాలనపై బండి సంజయ్ విమర్శలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే 6 గ్యారంటీలను అమలు చేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ, కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో కాలయాపన చేస్తోందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి,

6లో ▶

# గోద్రెజ్ ప్రతినిధులతో రేవంత్ రెడ్డి చర్చలు

## - ఖమ్మంలో పామ్ ఆయిల్ కాంప్లెక్స్ ఏర్పాటు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో కొత్త ప్రభుత్వం ఏర్పడ్డాక పలు కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నాయి. ఇదివరకే పలు కంపెనీల సీఎం రేవంత్ రెడ్డి తో చర్చలు జరపగా, తాజాగా గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ ప్రతినిధి బృందం రేవంత్ రెడ్డితో భేటీ అయింది. గోద్రెజ్ కంపెనీ తెలంగాణలో ఇప్పటికే పలు వ్యాపారాలు నిర్వహిస్తోంది. వంట నూనెలు, డెయిరీ, అగ్రో, వెటర్నరీ సర్వీసెస్, అగ్రో కెమికల్స్, పశువుల దాణా, వెటర్నరీ సర్వీసెస్ రంగాల్లో వ్యాపారాలు చేస్తోంది. మలేషియాకు చెందిన సిమ్ డార్బీ కంపెనీతో కలిసి ఖమ్మం జిల్లాలో ఇంటిగ్రేటేడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ ను ఈ కంపెనీ ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకుంది. సెక్రెటేరియట్లో మంగళవారం గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ యాదవ్ తో పాటు కంపెనీ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డితో చర్చలు జరిపారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్, ఫర్నీచర్, కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో ఉన్న అపారమైన అవకాశాలను పరిశీలించాలని కంపెనీ ప్రతినిధులకు ఆయన సూచించారు. రాష్ట్రంలో ఇదివరకే పలు రంగాల్లో వ్యాపారాలు చేస్తున్న కంపెనీకి ఆయిల్ పామ్, డెయిరీ బిజినెస్ ను మరింత విస్తరించేందుకు తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా స్కిల్ డెవలప్‌మెంట్ ను ప్రోత్సహించాలని కంపెనీ ప్రతినిధులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



# అయోధ్య పవిత్ర అక్షంతల పంపిణీ





బడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య, దివ్య, నవ్య, రామమందిర నిర్మాణ లక్ష్యం నెరవేరి ఈనెల 22న ప్రాణప్రతిష్ట జరుగనున్న నేపద్యంలో అయోధ్య రామయ్య పవిత్ర అక్షింతలను గడప గడపకు చేరే విధంగా పంపిణి కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసా మని మందాడి శివారెడ్డి తెలిపారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హెూమ్స్ ఫేస్1 కు తరలించిన అక్షింతల కలషాలకు పూజల, మంగళ హారతులతో స్వాగతం పలికిన కాలనీవాసులు ఇంటింటికి తిరిగి పవిత్ర అక్షింతల పంపిణి చేసారు. ఈ అక్షింతలను ఈనెల 22 వ తేదీన వరకు తమ ఇండ్లలో దేవుని గదుల్లో ఉంచుకొని అయోధ్యలో ప్రాణప్రతిష్ట జరిగిన అనంతరం అక్షంతలను పూజించి తలపై వేసుకోవాలని కార్యకర్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో జి. శ్రీనివాస్, నాగేశ్వర్ రావు, ప్రసాద్, సంతోష్ రెడ్డి, పద్మా, జి. జ్యోతి, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాపాలన పట్ల అధికారుల నిర్లక్ష్యం

## - సస్పెండ్ చేసిన ప్రభుత్వం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ప్రజాపాలన కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చాలా ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తాజాగా ప్రజాపాలన దరఖాస్తులను భద్రపరచడంతో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. సోమవారం బాలానగర్ లో డేటా ఎంట్రీ కోసం అభయహస్తం దరఖాస్తులను తరలిస్తుండగా రోడ్డుపై పడిపోయాయి. అయినా అధికారులు పట్టించుకోలేదు. దీనికి బాధ్యులైన హయత్ నగర్ సూపరింటెండెంట్ మహేందర్ ను సస్పెండ్ చేస్తూ జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రాస్ ఉత్తర్వులు జారీ చేశారు. కుత్బుల్లాపూర్ లోనూ అభయహస్తం దరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో కనిపించడంతో సంబంధిత అధికారిపై సస్పెన్షన్ వేటు వేశారు. ఏ ఒక్క అప్లికేషన్ వదలకుండా అప్లోడ్ చేయాలని కమిషనర్ ఆదేశించారు. అర్హులైన వారు అందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే వాటిని నమ్మొద్దని కోరారు. ప్రస్తుతం ప్రజాపాలన దరఖాస్తులన ఆన్ లైన్ లో అప్లోడ్ చేస్తున్నారు.కోటి 25లక్షల అప్లికేషన్లను 30 వేల మంది జనవరి 30 వరకు ఆన్ లైన్ లో ఎంట్రీ చేస్తామని అధికారులు చెబుతున్నారు. సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన వెబ్ సైట్ కూడా ప్రారంభించారు. ప్రజాపాలన హామీల అమలు కోసం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేశారు. కేబినెట్ సబ్‌కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టిని నియమించారు. కమిటీ సభ్యులుగా శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నియమించిన సంగతి తెలిసిందే. డేటా ఎంట్రీ పూర్తి తర్వాత ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మంత్రులు చెబుతున్నారు.

# శ్రీశైల మల్లన్న సన్నిధిలో శ్రీశైలయాత్ర గ్రంథం ఆవిష్కరణ

### శ్రీశైలానికి నడకదారిలో వచ్చే భక్తులకు తగు మార్గదర్శకంగా వీరు ఈ శ్రీశైలయాత్ర గ్రంథాన్ని రచించడం జరిగింది



శ్రీశైలం ( ప్రశ్న న్యూస్)కొమ్మంటి అశోక్ కుమార్, సీఈఓ, ఏపి మెడికల్ అరోమ్యాటిక్ ప్లాంట్ బోర్డు, విజయవాడ వారు వ్రాసిన శ్రీశైలయాత్ర కన్నడ గ్రంథాన్ని ఈ ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, కార్యనిర్వహణాధికారి డి. పెద్దిరాజులు ఆవిష్కరించారు. పరిపాలనా భవన కార్యాలయములోని సమావేశమందిరంలో జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమములో పలువురు ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.నాగలూటి నుంచి శ్రీశైలానికి నడకదారిలో వచ్చే భక్తులకు తగు మార్గదర్శకంగా వీరు ఈ శ్రీశైలయాత్ర గ్రంథాన్ని రచించడం జరిగింది. 2008 సంవత్సరంలో వీరు తెలుగులో రచించిన శ్రీశైల గ్రంథానికి అనువాదంగా ప్రస్తుత కన్నడ గ్రంథం వెలువడింది.ఈ గ్రంథంలో రచయిత శ్రీశైల కాలిబాటలోని నాగలూటి వీరభద్రస్వామి ఆలయం, దామెర్లకుంటు, పెద్దచెరువు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం మొదలైన ప్రదేశాలను ప్రస్తావించారు.సందర్భానుసారంగా ఆయా ఛాయాచిత్రాలను కూడా ఈ గ్రంథంలో ముద్రించారు.

# భట్టి మాటలు విని డబ్బులు పోగొట్టుకోవద్దు

## - ప్రజా పాలన దరఖాస్తులపై కేటీఆర్ హెచ్చరిక



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన అభయహస్తం దరఖాస్తులు రోడ్లపై పడివుండటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజా పాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సంబంధించిన డేటా విషయంలో ఆందోళన వ్యక్తమవుతోంది. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్తగా ఉండాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ప్రజా పాలన దరఖాస్తుల డేటా బహిర్గతం కావడంతో సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి సూచించారు. ప్రైవేటు ఏజెన్సీల నిర్లక్ష్యం కారణంగా ప్రజాపాలన దరఖాస్తులు బహిర్గతమైనట్లు వస్తున్న వార్తలను చూశానని కేటీఆర్ అన్నారు. ఆ అప్లికేషన్స్‌లో కోట్లాదిమంది తెలంగాణ ప్రజల సెన్సిటివ్ డేటా ఉందని పేర్కొన్నారు. ఈ సమాచారం సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎవరైనా కాల్ చేసి ఆరు గ్యారంటీలు మంజూరయ్యాయని ఓటీపీ అడిగితే చెప్పవద్దని తెలంగాణ సోదరసోదరీమణులను సూచించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాటలు విని అనవసరంగా డబ్బులు పోగొట్టుకోవద్దని సూచించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసినా ఓటు వేయకపోయినా సరే తన మాటలను సీరియస్‌గా తీసుకుని సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని కోరారు. కొంతమంది ప్రయివేటు వ్యక్తులు ప్రజాపాలన దరఖాస్తుల పట్ల చాలా నిర్లక్ష్యంగా ఉన్నారని ఇందుకు సంబంధించి వీడియోలను చూస్తున్నానని అలాగే పలువురి నుంచి వింటున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రజాపాలన దరఖాస్తు పత్రాలలో కోట్లాది తెలంగాణ ప్రజల సున్నితమైన డేటా ఉందని గుర్తు చేశారు. ఈ రహస్య డేటా సైబర్ నేరగాళ్ల చేతిలోకి వెళ్లకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. 'ప్రియమైన తెలంగాణ సోదర, సోదరీమణులారా ఎవరైనా మీకు పెన్షన్ లేదా ఇల్లు లేదా ఆరు గ్యారంటీలలో ఏదైనా ఇస్తామని కాల్ చేస్తే ఓటీపీని లేదా బ్యాంకు వివరాలను షేర్ చేయవద్దని కేటీఆర్ హెచ్చరించారు. డీప్యూటీ సీఎం మల్లు భట్టి మాటలు విని అనవసరంగా డబ్బులు పోగొట్టుకోవద్దన్నారు.

మీరు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేశారా? లేదా ఇతర పార్టీకి వేశారా? అనే దాంతో సంబంధం లేదు. కానీ, సైబర్ క్రైమ్ చట్టాన్ని రూపొందించడంలో భాగమైన వ్యక్తిగా నా మాటలను తీవ్రంగా పరిగణించాలని.. సైబర్ నేరగాళ్ల బారిన పడవద్దని మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ సూచించారు.

# కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ




ములుగు(ప్రశ్న న్యూస్ ) వాజేడు మండలం లోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలను, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ను అదనపు కలెక్టర్ పి.శ్రీజ ఆకస్మికంగా తనిఖీ చేశారు.అదనపు కలెక్టర్ ఉపాధ్యాయుల హాజరు పట్టిక, వంటగది , స్టోర్ రూమ్ పరిశీలించారు. పాఠశాలలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఉపాధ్యాయులను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం వాజేడు గ్రామంలోని జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి పాఠశాల ఉపాద్యాయులు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి డిసిపి పద్మజను అభినందించిన బిఆర్ఎస్ శ్రేణులు



కాప్రా(ప్రశ్న న్యూస్) మల్కాజిగిరి డిసిపిగా బాధ్యతలు స్వీకరించిన పి.వి పద్మజను మంగళవారం బిఆర్ఎస్ శ్రేణులు అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు బండారి నీలం రెడ్డి, పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి, రాజేందర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి తదితరులు ఆమెను ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా శ్రీనివాస కళ్యాణం చిత్రపటాన్ని ఆమెకు బహుకరించారు. గతంలో మల్కాజిగిరి ఏసిపిగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నారని రామారావు అన్నారు. తిరిగి రాచకొండ కమిషనరేట్ లో డీసీపీగా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. డిసిపి గా మరింత సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి మంచి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

# శిల్పారామంలో నేషనల్ సంక్రాంతి సంబరాలు



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మాదాపూర్ లోనీ శిల్పారామం లో గాంధీ శిల్ప బజార్ నేషనల్ .సంక్రాంతి సంబరాలు సందర్భంగా ఏర్పాటు చేసిన హస్తకళా ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుంటున్నవి. ఈరోజు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా భరతనాట్యం, కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. కుమారి వర్షిణి శిష్య బృందం భరతనాట్య ప్రదర్శనలో పుష్పాంజలి, గణేశా స్తుతి, అలరిపు, జతిస్వరం, అయిగిరి నందిని, భోశంభో, బ్రహ్మంమొకటే, మొదలైన అంశాలను కుమారి వర్షిణి, కీర్తి, లాస్య, ప్రణవి , అనన్య మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. శ్రీవల్లి రావు శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలో శ్రీవిఘ్నారాజం భజే, పుష్పాంజలి, నమశ్శివాయతే, జాలరులు కురియగా, శివాష్టకం, మరకత మణి మాయ అంశాలను శ్రీకృతి, రిథిమా, యశస్వినీ,ధ్రువి, మోక్ష, మేఘన , శివ ప్రదర్శించి మెప్పించారు.

# శ్రీశైల దేవస్థానంలో ధర్మకర్తల మండలి సమావేశం

భక్తులకు ఎటువంటి లోటు లేకుండా ఆలయ ఈఓ డి. పెద్ది రాజు, ధర్మకర్తల మండలి అధ్యక్షుడు రెడ్డి వారి చక్రపాణి రెడ్డి , మరియు దేవస్థానం అధికారులు ముఖ్య నిర్ణయాలు .

శ్రీశైలం (ప్రశ్న న్యూస్) శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశంలో మొత్తం 59 అంశాలు చర్చించబడ్డాయి. వీటిలో 57 అంశాలు ఆమోదించబడ్డాయి. రెండు అంశాలను గురించి కమీషనర్ వారికి నివేదిక సమర్పించాలని నిర్ణయించడం జరిగింది.





### ధర్మకర్తల మండలి సమావేశపు ముఖ్య నిర్ణయాలు..

. క్షేత్ర సుందరీకరణలో భాగంగానూ మరియు భక్తులు సేద తీరేందుకు నూతనంగా 20 ఎకరాలలో ఉద్యానవనం ఏర్పాటుకు నిర్ణయం

- క్షేత్ర సుందరీకరణలో భాగంగానూ మరియు భక్తులు సందర్శించేందుకు వీలుగా ఏనుగుల చెరువుకట్ట ప్రదేశాలలో సుందరీకరణ పనులు మరియు ల్యాండ్ స్కేపింగ్ గార్డెనింగ్ పనులకు నిర్ణయం
- మన సంస్కృతి సంప్రదాయాలపై అందరికీ అవగాహన కల్పించేందుకు సంప్రదాయ కుటుంబ జీవన విధాన భవన నమూనా ఏర్పాటుకు ఆమోదం. ఈ ప్రతిపాదిత భవనములో మన పూర్వికులు వాడిన వస్తువులు కూడా ప్రదర్శించబడుతాయి.
- దేవస్థానంలో ప్రతీరోజు ధార్మిక మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు వీలుగా ఆలయ సమీపంలో ( ఆలయానికి పడమటివైపున) నూతనంగా కళామందిరం నిర్మాణానికి నిర్ణయం. ఒకేసారి వెయ్యి మంది ఆయా కార్యక్రమాలను తిలకించేందుకు వీలుగా కళామందిరంలో తగు ఏర్పాట్లు
- భక్తులు గో సేవను జరిపించుకునేందుకు వీలుగా శివాజీగోపురం వాయువ్య భాగంలో సప్తగోకులం ఏర్పాటుకు నిర్ణయం
- దేవస్థానానికి రూ. 50 వేల నుంచి రూ.1 కోటి ఆపైన నగదు రూపేణా/ వస్తురూపేణా విరాళాలు అందించే దాతలకు కల్పించవలసిన ఆయా సదుపాయాల ప్రతిపాదనలకు ఆమోదం.
- మల్లమ్మకన్నీరు నుంచి దప్పింగ్ యార్డు వరకు సెంటర్ మీడియన్ విద్యుదీపాల ఏర్పాటుకు నిర్ణయం అంచనా వ్యయం రూ. 40 లక్షలు.
- విద్యుద్దీపాల మరమ్మతులు చేపట్టుటకు వీలుగా హైడ్రాలిక్ ల్యాడర్ కొనుగోలుకు ఆమోదం అంచనా వ్యయం రూ.40 లక్షలు
- క్షేత్ర పరిధిలోని దేవస్థానం కాటేజీలు, భవనాలు, డార్మెటరీలు, శివదీక్షాశిబిరాలు, కేశఖండనశాల, పాతాళగంగ ఘాట్లు, ఉపాలయాలు మొదలైన చోట్ల విద్యుద్దీపాల నిర్వహణకు అవసరమైన ఎలక్ట్రికల్ మెటీరియలును టెండరు ద్వారా కొనుగోలుకు ఆమోదము

అంచనా వ్యయం రూ.19.50 లక్షలు
- దేవస్థాన ప్రసార వ్యవస్థకు సంబంధించి ( పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్) నిర్వహణకుగాను అవసరమైన ఎలక్ట్రికల్ సామాన్లు టెండరు ద్వారా కొనుగోలుకు ఆమోదము.

అంచనా వ్యయ : రూ.19.80 లక్షలు.
- క్షేత్రపరిధిలో విద్యుద్దీపాల నిర్వహణకుగాను ఎల్ఈడి లైట్లు, సంబంధిత కేబుల్ మొదలైన సామాగ్రిని టెండరు ద్వారా కొనుగోలుకు ఆమోదం అంచనా వ్యయం రూ.19.50 లక్షలు
- రాబోవు మహాశివరాత్రి మరియు రోజువారి అవసరాల నిమిత్తం సీ.సీ. కెమెరాల నిర్వహణకు మరియు సీసీ టీవి నిర్వహణకు అవసరమైన సామాగ్రిని టెండరు ద్వారా కొనుగోలు చేయుటకు నిర్ణయం అంచనా వ్యయం రూ.34 లక్షలు
- నందిసర్కిల్ వద్ద రహదారి విస్తరణ పనులకు ఆమోదము పని అంచనా వ్యయం రూ.4.60 లక్షలు
- భద్రతా చర్యలలో భాగంగా రుద్రపార్కు ప్రహరిపై చైన్ లింగ్ మెష్ ఏర్పాటు అంచనా వ్యయం రూ.9.80 లక్షలు
- రక్షణ చర్యలలో భాగంగా బాహ్యవలయ రహదారి పొడవున అవసరమైనచోట్ల రక్షణ కంచె (ఫెన్సింగ్) ఏర్పాటుకు నిర్ణయం
- భక్తులు శ్రీశైలమార్గాన్ని సులభంగా గుర్తించేందుకు వీలుగా కల్వకుర్తి, అచ్చంపేట జంక్షన్ల వద్ద ఆర్.సి.సి. ముఖద్వారాల (ఆర్చులు) నిర్మాణానికి నిర్ణయం ్ భక్తుల సౌకర్యార్థం స్థానిక బ్యాంకుల ద్వారా మరో మూడు చోట్ల ఏ.టి.ఎం. కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం
- ఫిల్టర్ బెడ్ వద్ద మరియు సివరేజ్ ట్రీట్మెంట్ వద్ద వృథా నీటిని తోటల నిర్వహణకు తిరిగి వినియోగించుకునేందుకు వీలుగా సంపుల నిర్మాణానికి ఆమోదం. అంచనా వ్యయం రూ.33 లక్షలు
- అన్నప్రసాద వితరణ విభాగంలో అదనంగా ఫ్యూమ్ ఎగ్జాస్ట్ సిస్టమ్ ఏర్పాటుకు నిర్ణయం అంచనా వ్యయం రూ.17 లక్షలు

అన్నప్రసాద వితరణ విభాగానికి సంబంధించి డిసెంబరు జమా ఖర్చుల పరిశీలన

- డిసెంబరు మాసానికి సంబంధించి సాధారణ జమా ఖర్చుల పరిశీలన ఈ సమావేశంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి పెద్దిరాజు, సభ్యులు మఠం విరూపాక్షయ్యస్వామి, జంగం సుజాతమ్మ, ఎం. విజలయక్ష్మి, శ్రీమతి బి. రామేశ్వరి, మేరాజోత్ హనుమంతునాయక్, ఓ మధుసూదన్రెడ్డి, సూరిశెట్టి మాధవీలత, ఎక్స్ అఫిషియో సభ్యులు మరియు శ్రీస్వామివారి ఉపప్రధానార్చకులు హెచ్. వీరయ్య ప్రత్యేక ఆహ్వానితులు తన్నీరు ధర్మరాజు, కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా అసిస్టెంట్ కమీషనర్ హెచ్.జి. వెంకటేష్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు వి. రామకృష్ణ, జి. మురళీధర్రెడ్డి, ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు ఎం. ఫణిధర ప్రసాద్, ఐ.ఎన్.వి. మోహన్, ఎం. హరిదాసు, దేవస్థానం యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# తెంజు రాష్ట్ర అధ్యక్షుడిగా విష్ణు వర్ధన్ రెడ్డి నియామకం పట్ల హర్షం

## సీనియర్ జర్నలిస్ట్ భువన్ కుమార్



మెదక్ ప్రతినిధి (ప్రశ్నన్యూస్) టియూడబ్ల్యూజే హెచ్143అధ్యక్షుడిగా విష్ణు వర్ధన్ రెడ్డి ఎన్నిక పట్ల మెదక్ సీనియర్ జర్నలిస్ట్ భువన్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25సంవత్సరాలుగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ,అనేక ప్రధాన చానెల్ లో పనిచేయడంతో పాటు తెలంగాణ జర్నలిస్ట్ ఫోరంలో కీలకంగా పనిచేశారని కొనియాడారు. అదేవిధంగా ప్రత్యేక రాష్ట్ర సాధనకోసం జరిగిన అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. విద్యార్థి దశలోనే పిడిఎస్ యూ నిజామాబాద్ కార్యదర్శిగా పనిచేసిన సందర్భంలో విద్యార్థుల సమస్యలపై పోరాటాలు చేశారని గుర్తు చేశారు. టీవీ9,సాక్షి,తేజ లాంటి టివి ఛానల్ లో పనిచేసి ప్రస్తుతం జైతెలంగాణ టివి ఛానల్ హెడ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు. 2014లో ఉమ్మడి మెదక్ జిల్లా టియూడబ్ల్యూజే అధ్యక్షునిగా ఎన్నికయ్యారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్ట్ ల సమస్యలపై పోరాటాలు చేస్తున్న విష్ణువర్ధన్ రెడ్డి ఉప్పల్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ల రాష్ట్ర సమావేశంలో తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీ యమన్నారు. మాజీ మీడియా అకాడమి ఛైర్మెన్ అల్లంనారాయణ,సంఘం కార్యదర్శి మారుతి సాగర్ ల అధ్యక్షతన జరిగిన సమావేశంలో వివిధ జిల్లాల జర్నలిస్ట్ నేతలు,తదితరులు పాల్గొన్నారని భువన్ కుమార్ పేర్కొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చొరవతో కానిస్టేబుల్ భార్యకు ఉద్యోగం

- ప్రజావాణి కార్యక్రమం ద్వారా సీఎం రేవంత్ కు వివరించిన కుటుంబ పరిస్థితి
- స్థానికత కారణం చూపుతూ గత కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ నిరాకరణ ముఖ్యమంత్రి ఉదాసీనతపై పోలీసు సంఘాల హర్షం



హైదరాబాద్(ప్రశ్న న్యూస్) రాచకొండ పోలీసు కమిషనరేట్ అంబర్ పేట పోలీసు హెడ్ హెడ్ క్వార్టర్స్ లో సొంగా శేఖర్ విధులు నిర్వర్తిస్తూ 2021 సెప్టెంబర్ 30న రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. అతని భార్య సత్యలత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి చెందడంతో స్థానికత కారణం చూపుతూ రెండేళ్లుగా ఆమెకు ఉద్యోగం ఇవ్వడానికి గత కేసీఆర్ ప్రభుత్వం నిరాకరించగా, బాధితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి తమ కుటుంబ దీనస్థితిని తెలపగా, సత్వరమే స్పందించిన ముఖ్యమంత్రి మానవతా దృక్పథంతో నిబంధనలు సడలించి ఉద్యోగం ఇవ్వాలని రాష్ట్ర డీజీపీ, రాచకొండ సిపి లకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం డిజిపి రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇవ్వవలసినదిగా సిపి రాచకొండ కి ఉత్తర్వులు జారీ చేయగా, సిపి రాచకొండ, రాచకొండ పోలీసు కమిషనర్ కార్యాలయములో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ అపాయింట్మెంట్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది. ప్రత్యేకంగా నిబంధనలు సడలించి ప్రభుత్వం ఇచ్చిన ఉద్యోగంలో సమర్ధవంతంగా నీతి, నిజాయితీతో పనిచేయాలని, భవిష్యత్తులో కూడా వారి కుటుంబానికి అండగా ఉంటామని కమిషనర్ భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి కి, డీజీపీ కి, సిపి రాచకొండ కి కృతజ్ఞతలు తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు భద్రా రెడ్డి, దివంగత కానిస్టేబుల్ శేఖర్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠ అరెస్టు, 130 కేజీలు స్వాధీనం

**సులభంగా డబ్బు సంపాదించాలని గంజాయి అమ్మకానికి సిద్ధమైన రాజస్థానీ యువకులు.**

**32 లక్షల విలువైన 130 కేజీల గంజాయి స్వాధీనం, ముగ్గురు అరెస్ట్,పరారీలో మరో ముగ్గురు.**

**రెండు వాహనాల సీజ్,మూడు సెల్ ఫోన్ ల స్వాదినం.**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలి. వ్యాపారం చేస్తే బాగుంటదా ? ఇప్పటికే వ్యాపారం చేసినా లక్షలు సంపాదన రావడం లేదు.మరో మార్గంను ఎంచుకొని ముందుకు సాగాలని ఆలోచన చేశారు. మత్తు పదార్థాలు అమ్మకం చేస్తే అతి తక్కువ సమయంలో అధికామొత్తంలో డబ్బు సంపాదించవచ్చని నిషేధిత వస్తువులకు భలే గిరాకీ అంటూ గంజాయి అమ్మెందుకు శ్రీకారం చుట్టారు.అందుకు సంబంధం ఉన్నా వారితో పరిచయం చేసుకొని మరో ప్రాంతం నుంచి హైదరాబాద్ నగరానికి దిగుమతి చేసుకుని యువత టార్గెట్ గా అమ్ముతున్నట్లు ఉత్తర మండల అదనపు డీసీపీ మధుసుధాన రావు తెలిపారు.


### డబ్బు కోసమే గంజాయి అమ్మేందుకు:

సులభంగా డబ్బులు సంపాదించాలి, తక్కువ సమయంలో ధనికులు కావాలని లక్ష్యంతో మత్తు పదార్థాలను అమ్మేందుకు ప్రయత్నం చేసి పోలీసులకు అడ్డంగా దొరికారు.రాజమండ్రి నుండి మత్తుపదార్థాలను హైదరాబాద్ పరిసరాలకు తరలించి యువతను టార్గెట్ చేసి ఈ మత్తు పదార్థాలను అమ్ముతున్నట్లు పోలీసు విచారణలో తేలింది. మొత్తం ఆరుగురు ఈ మత్తు పదార్థాలు అమ్మేందుకు ప్రయత్నం చేయగా ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపారు మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు ఉత్తర మండల అదనపు డీసీపీ మధుసూదనారావు తెలిపారు. రాజస్థాన్ కు చెందిన జై సింగ్, ప్రేమ్ కుమార్,రూప్ చంద్ హైదరాబాద్ మహానగరంలో స్థిరపడ్డారు.జీవనోపాధి కోసం ఇతర వ్యాపారాలు చేస్తున్నారు,అధికంగా డబ్బులు సంపాదించాలన్న ఆలోచనతో మత్తు పదార్థాలను అమ్మితే త్వరగా డబ్బులు సంపాదించవచ్చని గంజాయి అమ్మకానికి నిర్ధారించుకుని రాజమండ్రి నుండి తీసుకువచ్చి హైదరాబాద్ చుట్టుపక్కల ప్రాంతాలు అమ్మకాలు చేస్తున్నట్లు పోలీస్ విచారణలో తేలింది. 32 లక్షల విలువైన 130 కేజీల గంజాయిని పోలీసులు సీజ్ చేయగా,కార్లు, ద్విచక్రాల వాహనాలు,మూడు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో ముగ్గురు పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.మత్తు పదార్థాలు కొనుగోలు చేసిన యజమానిని సైతం అదుపులోకి తీసుకుంటామని పోలీలు హెచ్చరించారు. నగరంలో ఇటువంటి మత్తు పదార్థాలను విక్రయిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు.

ఎక్కడైన గుర్తు తెలియని వ్యక్తులు నిషేధిత మత్తు పదార్థాలు విక్రయిస్తే ప్రజలు "100" ఫోన్ ద్వారా సమాచారం అందజేయాలని ఉత్తర మండలం డిప్యూటీ డిసిపి మధుసూదన్ రావు కోరారు.

## మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై
# విజిలెన్స్ విచారణ

**- ఈఎన్‌సీ ఆఫీసులో సోదాలు - ఏక కాలంలో 12 చోట్ల తనిఖీలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** కాళేశ్వరంలో ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై విచారణ చేయిస్తామని కొద్ది రోజులుగా చెబుతున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తోంది. తాజాగా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై విజిలెన్స్ విచారణకు ఆదేశించింది. మేడిగడ్డ బ్యారేజ్‌లో పిల్లర్ల కుంగుబాటుపై విచారణను విజిలెన్స్‌కు అప్పగించారు. హైదరాబాద్ జలసౌధలోని ఇంజనీర్ ఇన్ చీఫ్ కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేస్తున్నారు. రెండో అంతస్థు, నాలుగో అంతస్థులో సోదాలు నిర్వహిస్తున్నారు. కాళేశ్వరం పరిధిలోని పలు ఇరిగేషన్ కార్యాలయాల్లోనూ ఈ తనిఖీలు జరుగుతున్నాయి. మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలేమిటో తేల్చాలని విజిలెన్స్‌ను ఆదేశించామని భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. మొత్తం 12 చోట్ల సోదాలు జరుగుతున్నాయని వెల్లడించారు. మేడిగడ్డ కుంగుబాటుకు కారణాలు ఇతర అంశాలను తేల్చాలని ఆదేశాల్లో పేర్కొన్నట్లుగా తెలిపారు.

మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటు ఘటనను కొత్త ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. కాళేశ్వరం అవినీతిపై న్యాయవిచారణ చేయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ శాఖలో గోప్యత, రహస్య జీవోలు, అవినీతి జరిగిందనే ఆరోపణలు వచ్చాయి. వీటిపై విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఇటీవలే మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం అక్కడే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సైతం ఇచ్చింది. మేడిగడ్డ ప్రాజెక్ట్ నిర్మాణానికి రూ.4600 కోట్లు ఖర్చు చేసినట్లు ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఒక పిల్లర్ 1.2 మీటర్లు కుంగిందని మరో మూడు పిల్లర్లపై ఆ ప్రభావం పడిందని పరిశీలన చేసిన తర్వాత వెల్లడించారు. మేడిగడ్డ ప్రాజెక్టు కుంగడంపై విచారణలో తప్పు చేసినట్లుగా తేలిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. క్రమంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఆసక్తికర పరిణామంగా మారింది.

# సంగమేశ్వర్ ఆధ్వర్యంలో అరు రోజుల టూర్ విజయ వంతం

## యువతకు ఆదర్శం కొల్చారం



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్) కొల్చారం మండల కేంద్రమైన కొల్చారం యువతకు ఏదైనా సాధ్యమని నిరూపించుకున్నారు. గత గురువారం 4 వ తేదీన 21 మందితో ప్రత్యేక బస్ స్వరాజ్ మజ్దా లో సాయంత్రం ప్రారంభమైన ఆధ్యాత్మిక యాత్ర గోవా, గోకర్ణ, మురుడేశ్వర్, ఉడిపి, ధర్మస్థలి, హంపి దాదాపు 2600 కిలోమీటర్లు ప్రయాణం చేసి గోవాలోని కలంగట్, బాగా బీచ్ లను 4 వీక్షు దర్శించుకున్న కొల్చారం మిత్ర బృందం అరు రోజుల పాటు దాదాపు 2600 కిలోమీటర్లు మంగళవారం వరకు ప్రయాణం చేసి గోవాలోని కలంగట్, బాగా బీచ్ లను దర్శించుకున్న కొల్చారం మిత్ర బృందం, గోకర్ణ లోని శివుని, మురుడేశ్వర్ లో ఈశ్వరుని, ఉడిపి లో శ్రీ కృష్ణుడుని దర్మస్థలి లో మంజునాథ స్వామి నీ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హంపిలో శ్రీకృష్ణ దేవరాయ విజయ విట్టల ఆలయాన్ని సందర్శించి చరిత్ర ను తెలుసుకున్నారు. సంగమేశ్వర్ తో పాటు సర్పంచ్ రాజా గౌడ్, ఉప సర్పంచ్ చెన్నయ్య , రాజిరెడ్డి, నాగేందర్, రామకృష్ణ గౌడ్, ప్రవీణ్, నరేందర్ రెడ్డి, వై కృష్ణ, లంబాడి శ్రీనివాస్, అశోక్ గౌడ్, గ్యాస్ కృష్ణ,ఉపేందర్ గౌడ్, శివకుమార్ గౌడ్ ,సుదర్శన్, శ్రీనివాస్, వై శేఖర్, శ్రీధర్, రమేష్ ,రాములు భరత్ గౌడ్ లు ఉన్నారు.

# ఈనెల 12 న సింగూర్ నీటి విడుదల

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా.

మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని వీడియో సమావేశ మందిరంలో మంగళ వారం నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. 2023 - 2024 వ సం నికి గాను రైతులకు యసంగి పంటల అవసరాలకు సింగూర్ నుంచి ఈ నెల 12 నుంచి నీటి ని విడుదల చేస్తున్నామన్నారు . నీటి విడుదల వల్ల నాలుగు మండలాలు మెదక్ ,హవేలీ ఘనపూర్ , కొల్చారం , పాపాన్నపెట్ మండలాల్లోని 21,625 ఎకరాలకు సాగునీరు




అందుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు . నెల 12 నుంచి సింగూరు నుంచి నీటి విడుదల అనంతరం ఘనపూర్ డ్యాం చేరడానికి23రోజులసమయంపడుతుందని,సింగూరు నుంచి వచ్చే నీటిని 8 నుంచి 10 విడతల్లో ఏప్రిల్ నెల వరకు విడుదల చేయడం జరుగుతుందన్నారు.ప్రతి నీటి విడుదలకు వారం నుంచి 10 రోజుల సమయం పడుతుందన్నారు ఆయన తెలిపారు ఈ కార్యక్రమం లో ఎస్ ఈ యేసయ్యా, ఈ ఈ శ్రీనివాస్ రావు, డి ఈ లు ,ఏ ఈ లు, నీటిపారుదలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఎద్దుల పోటీలు

**ఒంగోలు** ప్రకాశం జిల్లా దర్శి లో జనసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎడ్ల పోటీలు మూడవరోజు కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవి కుమార్, వినుకొండ మాజీ ఎమ్మెల్యే జి.వి ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ టీడీపీ జనసేన ఆధ్వర్యంలో ఎడ్ల పోటీలు ఏర్పాటు చేయడం చాలా ఆనందంగా ఉందని, అంతరించి పోతున్న సాంస్కృతిక క్రీడలు కాపాడుకోవడం మన బాధ్యత అని తెలిపారు.జరగనున్న ఎన్నికల్లో విజయం సాధించి జనసేన టీడీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్నమన్న ఆయన వైసీపీ పని అయిపోయిందని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టీడీపీ జనసేన కు ఎదురులేదని ఎద్దేవా చేశారు. వైసీపీప్రభుత్వం రైతులను మోసం చేసిందని రైతులకు సబ్సిడీ లోన్ ఇవ్వకుండా తుఫాన్ లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా దగా చేసిందని తెలిపారు. జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది. ఎమ్మెల్యే లను మార్చి తనగొయ్య తానే తొవ్వుకున్నారు. గిట్టుబాటు ధర కల్పించడం కోసం రైతులకు ఆదుకోవడానికి ప్రభుత్వం ఇవ్వవలసిన రైతు సంక్షేమ నిధికి 3000 కోట్లు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలం వైసీపీ ప్రభుత్వంలో రైతులకు కనీసం టార్పాలిన్ పట్టాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు.

# అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకున్న రైతులు

**అమరావతి** అమరావతి రాజధాని ప్రాంతంలో మట్టి దొంగలు మరోసారి రెచ్చిపోయారు. మంగళవారం తెల్లవారుజామున తుళ్లూరు మండలం వెంకట పాలెం లో రైతులకు ఇచ్చిన ప్లాట్లలో అక్రమంగా మట్టి తవ్వుతుండగా గ్రామస్తులు పట్టుకున్నారు. గత రెండు రోజులుగా వెంకటపాలెం కి చెందిన నలుగురు రైతుల ప్లాట్లలో మట్టితవ్వుతున్నారు. ఉద్దండరాయన పాలానికి చెందిన కొంతమంది వ్యక్తులు మట్టి తరలిస్తున్నారని రైతుల ఆరోపించారు. మంగళవారం తెల్లవారుజామున మట్టితోవ్వుతున్న వారిని రైతులు పట్టుకోగా తాడేపల్లి నుంచి వచ్చామని చెప్పడంతో రైతులు పోలీసులకు సమాచారం ఇచ్చారు పోలీసులు వెంకట పాలానికి వచ్చి జెసిబి, టిప్పర్ను స్వాధీనం చేసుకున్నారు. కేసులు గట్టి చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని రైతులు హెచ్చరించారు.

# మూలకు పడిన మహిళా బయో టాయిలేట్ వాహనం

**వేములవాడ** రాజన్న సిరిసిల్ల జిల్లా బహిరంగ ప్రదేశంలో మహిళలు టాయిలెట్ వెళ్లడానికి ఇబ్బంది పడుతున్నారన్న ఉద్దేశంతో సంవత్సరం క్రితం ఆర్భాటంగా ప్రారంభించిన మహిళల బయో టాయిలెట్, మెయింటెనెన్స్ చేసేవారు లేక మూలన పడి ఉన్న వైనం జిల్లాలో చోటుచేసుకుంది. వేములవాడలో పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా అప్పటి జిల్లా మాజీ మంత్రి కేటీఆర్ గత సంవత్సరం క్రితం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో చేశారు. అందులో భాగంగా మున్సిపల్ నిధుల తో ఐదు లక్షలు తో ఆర్టీసీ బస్సు ను కొనుగోలు చేసి షి మొబైల్ బయో టాయిలెట్ బస్సును తయారు చేసారు. ఆ బయో టాయిలెట్ బస్సును మాజీ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఇంత వరకు బాగానే ఉన్నా బయో టాయిలెట్ బస్సు ఇంతవరకు వినియోగంలోకి రాకపోగా వేములవాడ ఆర్టీసీ డిపోలో ఓ మూలకు నిరుపయోగంగా పడి వుంది. బస్సు ప్రారంభోత్సవ కార్యక్రమంలో రాజన్న భక్తులకు ప్రత్యేకంగా అందుబాటులోకి తెస్తున్నమని కేటీఆర్ స్వయంగా ప్రకటించినప్పటికీ, టాయిలెట్ బస్సు వినియోగం లోకి రాకపోవడంపై పాలవర్గం మున్సిపల్ అధికారుల పై భక్తులు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు షీ టాయిలెట్ బస్సును భక్తులకు అందుబాటులో ఉంచాలని కోరుతున్నారు.

# లోన్ యాప్ వేధింపులకు వ్యక్తి బలి

**అనకాపల్లి** అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండల కేంద్రం ఎస్.రాయవరం లో ఓ వ్యక్తి ని ఆన్ లైన్ లోన్ యాప్ బలి తీసుకుంది. లోన్ యాప్ ద్వారా తీసుకున్న సొమ్మును తక్షణమే కట్టాలంటూ ఎగ్జిక్యూటివ్ లు వేధింపులు తాళలేక ఉల్లి మణికంఠ అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్.రాయవరం మండలం, ధర్మవరం జాతయరహదారి వద్ద నున్న వరహ బ్రిడ్జి పై నుండి నదిలోకి దూకి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. సమాచారం తెలుసుకున్న ఎస్ .రాయవరం పోలీసులు వరహ నదిలో గాలింపు చర్యలు చేపట్టారు. లోన్ యాప్ ఎగ్జిక్యూటివ్ ల వేధింపుల కారణంగా మనస్తాపానికి గురై నదిలోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడని బంధువులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యుల తమ కుమారుడి కోసం నది వద్దకు చేరుకొని కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# ఉచిత ప్రయాణం ఎఫెక్ట్

**- దేవాలయాలలో మహిళల సందడి**



**హైదరాబాద్** తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ఎఫెక్ట్‌తో ఉమ్మడి జిల్లాలో ప్రయా ణికుల సంఖ్య రెట్టింప య్యింది. యాదగిరిగుట్టతో పాటు పలు క్షేత్రాలకు మహిళ భక్తుల తాకిడి భారీగా పెరిగింది.పర్యాటక ప్రాంతాలకూ జనం పోటెత్తుతున్నారు. ఆర్టీసీ మాత్రం ప్యాసింజర్ల రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపడంలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచాలని ప్యాసింజర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం అమల్లోకి తీసుకొచ్చింది.పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఆధార్ కార్డుతో పాటు పలు గుర్తింపు కార్డులను చూపిస్తూ ఉచితంగా రవాణా చేస్తున్నారు. దాంతో ఒక్కసారిగా జిల్లాలో ప్రయాణికుల తాకిడి పెరిగింది.మహిళలు పుణ్యక్షేత్రాలను దర్శిస్తున్నారు. స్థానికంగా ఉన్న మహిళలంతా ఒక టీముగా ఏర్పడి ఆలయా లకు క్యూ కడుతున్నారు. రెండో తిరుపతిగా ప్రసిద్ధి పొందిన దివ్య క్షేత్రం యాదగిరి గుట్టను అద్భుతంగా తీర్చిదిద్దడంతో స్వామి వారిని దర్శించేం దుకు తండోపతండాలుగా మహిళ భక్తులు తరలివస్తున్నారు.రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్నారు. యాదగిరి గుట్టతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు జనంతో కిటకిటలాడు తున్నాయి.ఆర్టీసీ కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నా జిల్లాకు ఎన్ని వస్తాయో చూడాలి మరీ. రద్దీ కారణంగా పురుషులు పిల్లలు, వృద్ధులు బస్సుల్లో నిల్చొని ప్రయాణించక తప్పడం లేదు.

# అంగన్వాడీల జైల్ భరో

**విశాఖపట్నం** రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలపై విధించిన ఎస్మా చట్టాన్ని రద్దు చేయాలని, మున్సిపల్ కార్మికుల అరెస్టులు ఆపాలని, అంగన్వాడి, మున్సిపల్, సర్వ శిక్ష కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విశాఖ అఖిలపక్ష కార్మిక ప్రజా సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం నుండి టూ టౌన్ పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన, జైల్ భరో కార్యక్రమం నిర్వహించారు. ఈ కోవలో పోలీసులు అంగన్వాడీ కార్యకర్తలను అడ్డుకొని అరెస్టు చేశారు అంగన్వాడీ కార్యకర్తలు ప్రతిఘటించడంతో స్వల్ప ఉద్రిక్త పరిస్థితి చోటుచేసుకుంది

# అయిల్ ట్యాంకర్‌కి మంటలు

**జగిత్యాల** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణ శివారులోని హెచ్ పి పెట్రోల్ బంక్ సమీపంలో జాతీయ రహదారిపై ఆయిల్ ట్యాంకర్ బోల్తా పడింది. వెంటనే ఆయిల్ ట్యాంకర్ నుంచి పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడ్డాయి.ఈ ఘటనలో డ్రైవర్ బయటకు దూకి తప్పించుకున్నాడు. అక్కడే పలువురు వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందించడం తో ఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను ఆర్పే ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న విద్యుత్ తీగలకు మంటలు అంటుకోవడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రమాద స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద ఘటనపై ఆరా తీస్తున్నారు...అంగన్వాడీ కార్యకర్తలు దశల వారీగా తమ నిరసనలు కొన సాగిస్తున్నారు.విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద రాత్రి కూడా అంగన్వాడీలో ఆందో ళన కొనసాగించారు. రాత్రి 10 గంటలకు చలిమంటలు వేసుకుని నిరసన వ్యక్తం చేశారు. చెట్టు మీద కొంగ జగనన్న దొంగ అంటూ నినాదా లు చేశారు. సీఎం డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. గత కొద్ది రోజులు గా అంగన్వాడీలో జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు రోజురోజుకూ వినూ త్నంగా నిరసన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రారంభించిన క్రికెటర్ కపిల్ దేవ్

**శంషాబాద్** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం ముచ్చింతల్ గ్రామంలో ప్రభుత్వం, మై హోమ్ గ్రూప్ , ఖుషి స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను క్రికెటర్ , ఖుషి స్వచ్ఛంద సంస్థ చైర్మన్ కపిల్ దేవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మై హోమ్ గ్రూప్ జగపతి రావు, ఖుషి బోర్డు మెంబర్ పార్వతి రెడ్డితదితరులు పాల్గొన్నారు. ఖుషి స్వచ్ఛంద సంస్థ, ఇప్పటికే తెలంగాణ రాష్ట్రంలో 9 పాఠశాలలను నడిపిస్తోంది.

# సూర్యనమస్కారాలతో ప్రపంచ రికార్డు

**విశాఖపట్నం** విశాఖలో జరిగిన యోగాసనాలకు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ స్థానం దక్కింది. 216 రౌండ్లు 108 రౌండ్ల సూర్యనమస్కారాలతో యోగాసనా చేసి బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ కోసం చేసిన ప్రయత్నాలకు ఫలితం దక్కింది. గాదెరాజు ప్యాలెస్ లో ఓం ఫ్రీ యోగా సెంటర్ వ్యవస్థాపకులు సీహెచ్వీ రమే ష్ ఆధ్వర్యంలో జనవరి 09 ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు జరిగింది.యోగసాధకులు సూర్యన మస్కారాలతో సరికొత్త రికార్డు సృష్టిం చాలానే లక్ష్యంతో యోగాసనా కార్య క్రమాన్ని నిర్వహించారు. 216, 108 రౌండ్ల విభాగాల్లో సూర్య నమస్కా రాలు చేసి యోగాసనా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ నెలకొల్పి ప్రత్యేకతను చాటుకున్నారు.

# సమక్క సారలమ్మ జాతరకు పటిష్ట ఏర్పాట్లు

**- ఫిబ్రవరి 21 నుంచి 24 వరకు జాతర నిర్వహణ**

**- జాతర నిర్వహణ కోసం చేయాల్సిన ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ సమీక్ష**

**పెద్దపల్లి** జిల్లాలో నిర్వహించే సమక్క-సారలమ్మల జాతరకు ప్రణాళికాబద్ధంగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక సంస్థలఅదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలో నిర్వహించే సమక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సింగరేణి కాలరీస్, ఎన్టిపిసి,రామగుండం మున్సిపాలిటి, రెవెన్యూ, సమక్క-సారలమ్మ బోర్డ్ మెంబర్లతో సమావేశం నిర్వహించారు. వచ్చే నెల 21 నుంచి 24 వరకు నిర్వహించే సమక్క సారలమ్మ జాతర జిల్లాలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులుకలగకుండా కట్టుదిట్టంగా నిర్వహించేందుకు పక్కా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు. జాతర నిర్వహించే ప్రదేశాన్ని సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి భక్తులకు ఇబ్బందులు కలగకుండా కార్యాచరణవివిధ డిపార్ట్మెంట్ల వారీగా తయారు చేయాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అదనపు పారిశుధ్య వర్కర్లను నియమించాలని అదనపు కలెక్టర్ సూచించారు. జాతర నిర్వహణకుసంబంధించి అవసరమైన నిధుల ప్రతిపాదనలు తయారు చేసి సమర్పించాలని, జిల్లాలో ఉన్న సింగరేణి, ఎన్టీపీసీ వారిచే నిధులు అలాట్ చేసే విధంగా సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవడం జరుగుతుందనిఅదనపు కలెక్టర్ తెలిపారు. జాతర నిర్వహణకు సంబంధించి క్షేత్ర స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో మరో సమావేశం నిర్వహించాలని, జాతర సమయంలో తప్పనిసరి గా కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేయాలని, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు ఎప్పటికప్పుడు పరిష్కరించే యంత్రాంగం తయారు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతి రెండుసంవత్సరాలకు ఒకసారి శ్రీ సమక్క ? సారలమ్మల జాతరను నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో ఫిబ్రవరి 21 నుంచి ఫిబ్రవరి 24 వరకు మూడు ప్రాంతాలలో జాతర నిర్వహించు టకు ప్రభుత్వం నిర్ణయించిందని,అధిక సంఖ్యలో భక్తులు అమ్మవార్లను దర్శించుకునే ఈ జాతరను విజయవంతంగా నిర్వహించడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సన్నద్ధం కావాలని అన్నారు. స్త్రీలు దుస్తులు మార్చుకోవ డానికి గదులుఏర్పాటు, విద్యుత్ దీపాలంకరణ సాయంత్రం నుండి ఉదయం వరకు నిరంతరాయంగా సాగేటట్లుగా చూడాలని, విద్యుత్ అంతరాయం కల్గకుండా జనరేటర్లు అందుబాటులో ఉంచుకోవాలని, గోదావరి నదీ ప్రాంతంలో సేఫ్టిఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. జాతర జరుగు నాలుగు రోజులు వైద్య సిబ్బంది,108 వాహనం, మందులు అందుబాటులో ఉంచాలని, ఫైర్ ఇంజన్ 24 గంటల పాటు షిఫ్టు డ్యూటిలలోఅందుబాటులో ఉంచాలని తెలిపారు.

జాతర జరుగు ప్రాంతాలలో ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది కల్గకుండా చూడాలని,అవసరమైన చోట సిసి కెమెరాలనుఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ పోలీసు శాఖ వారిని ఆదేశించారు. పుణ్యస్నానాలు చేసే వద్ద గజఈతగాల్లను అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ శాఖల సిబ్బందికి భోజన ఏర్పాటు, జాతర ప్రారంభానికి వి.ఐ.పి.లఆహ్వానం, పబ్లిక్ అడ్రెస్ సిస్టం ఏర్పాటు, నిర్వహణ వంటి పనులు దేవాదాయ శాఖ వారు నిర్వహించాలని, గోదావరిఖని ఆర్టిసి డిపో మేనేజరు జాతర జరుగు ప్రాంతాలకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రత్యేకబస్సులు నడపాలని, జాతర పరిసరాల ప్రాంతాలలోని అనుమతి లేని మద్యం దుకాణాలు మూసివేయాలని, పోలీసు భద్రత ఏర్పాట్లు చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో రామగుండం కార్పొరేషన్ మేయర్ అనిల్ కుమార్, ఏసిపి తులా శ్రీనివాస్ రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ ఏ. చంద్రశేఖర్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ , గోదావరిఖని ఆర్టీసీ డిపో మేనేజర్ నాగభూషణం, తహాసిల్దారులు, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెకు సద్దమవుతున్న లారీ ఓనర్లు

**విజయవాడ** రాష్ట్రంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రకటన- భారతీయ న్యాయ సంహిత 2023 సెక్షన్ 106 (2) పై దేశంలోని లారీ డ్రైవర్లు, లారీ యజమానులు ఆందోళన వ్యక్తం చేనసారురు. వివిధ ప్రాంతాలలో, వివిధ డ్రైవర్ల సంఘాలద్వారా బందు ప్రకటనలు. ఒకరు జనవరి 09 వ తేది అర్థ రాత్రి నుండి అని, కొందరు జనవరి 11వ తేదీ అని, కొందరు జనవరి 17వ తేదీ అని విభిన్న ప్రకటనలుచేయడంతో లారీ యజమానులు, డ్రైవర్లు గందరగోళంలోపడ్డారు.ది ఆంధ్రప్రదేశ్ లారి ఓనర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై.వి.ఈశ్వర రావు మాట్లాడుతూ అందరూ నేషనల్ బాడీతో కలిసి కార్యక్రమం నిర్వహించాలి. అందరూ జాతీయ స్థాయిలో ఒకే వేదిక పంచుకునికార్యక్రమమును నిర్వహించాలి. జాతీయ స్థాయిలో యజమానులు, డ్రైవర్లు పూర్తి సంఘీ భావం ప్రకటిస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఢీల్లీ లో వున్న అల్ ఇండియా రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ తో కలసిప్రయాణం చేయాలని సూచించారు.

# బావిలో పడి యువకుడుమృతి

**మేడ్చల్** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ గ్రామంలో ఓర్సు రమేష్(26) అనే యువకుడు అనుమానస్పదస్థితిలో మృతి చెందాడు.మృతుడు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడు రోజులక్రితం ఇంట్లో నుండి వెళ్లిన రమేష్, గ్రామానికి సమీపంలోని బావిలో విగత జీవిగా కనిపించాడు. మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఘట్ కేసర్ పోలీసులు, దర్యాప్తుచేస్తున్నారు..

# రావినూతలలో సంక్రాంతి కప్ క్రికెట్ పోటీలు

**- హాజరయిన నటుడు రఘుబాబు**

**ఒంగోలు** బాపట్ల జిల్లా కొరిసపాడు మండలం రావినూతల గ్రామంలో రావినూతల స్పోర్ట్స్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలను మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు. ఈ పోటీలనుప్రముఖ విలక్షణ నటుడు రఘు బాబు ప్రారంభించారు. రావినూతలలో గతంలో లేనివిధంగా ఈసారి ఆరు లక్షల రూపాయల ప్రైజ్ మనీతో క్రికెట్ పోటీలను నిర్వహించడం జరిగిందని అన్నారు. సంక్రాంతి పండగసందర్భంగా ప్రజలందరూ క్రికెట్ పోటీలను తిలకించి ఆనందంగా గడపాలని రఘు బాబు ఆకాంక్షించారు.

# అలూరు టికెట్ గుమ్మనూరుకే ఇవ్వాలి

**కర్నూలు జిల్లా** ఆలూరు లో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్ క్యాంపు కార్యాలయంలో వైకాపా ఖ నేతల కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి జడ్పీటీసీలు, ఎంపిపిలు, సర్పంచ్ లు భారీగా తరలివచ్చారు.ఆలూరు వైకాపా టికెట్ ను ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మానురు జయరామ్ కు కేటాయించాలని కార్యకర్తలు డిమాండ్ చేసారు. కొత్త వారికి టికెట్ కేటాయిస్తే పోటీ చేసే అభ్యర్థిఓడిపోయే అవకాశం ఉందని నేతలు అన్నారు. మూడు పర్యాయాలు ఆలూరు నుంచి పోటీ చేసిన వ్యక్తి గుమ్మానురు జయరామ్. అయనకే టికెట్ఇవ్వాలని అన్నారు. ,

# చంద్రగిరిలో అంగన్వాడీల అరెస్టు

**చంద్రగిరి** ఎస్మా చట్టానికి వ్యతిరేకంగా అంగన్వాడీలు తమ ఆందోళనను కొనసాగిస్తున్నారు. నిరసనలో భాగంగా 29వ రోజు జైల్ భరో కార్యక్రమం చంద్రగిరిలో అంగన్వాడీలు చేపట్టారు. భారీ నిరసన ర్యాలీతో టవర్ క్లాక్ దగ్గర నుంచిఅంగన్వాడీలు, ఆశా వర్కర్లు పోలీస్ స్టేషన్కు చేరుకున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎస్మా చట్టం కాదు ఏ చట్టం తీసుకువచ్చిన కార్మికులు భయపడే ప్రసక్తే లేదనిస్పష్టం చేశారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఏం మాట్లాడుతున్నాడో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రత్యమ్నాయ చర్యలు చేసుకుంటున్నామని అంటున్నారని... మరో మూడు నెలల్లో తమప్రభుత్వానికి ప్రత్యామ్నాయం చూపిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పుడు ఎమ్మెల్యేలు, ఎంపీల జీతాలు ఎందుకు పెంచుకుంటున్నారని కార్మికులు ప్రశ్నించారు.

# అనారోగ్య బాధితులకు అండగా నిలుస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**- రెండు లక్షల ఎల్ఓసి మంజూరు చేయించిన మంత్రి**



**మంథని** ఎంతోమంది అనారోగ్య బాధితులకు రాష్ట్ర ఐటి,పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అండగా నిలుస్తున్నారు. మంథని నియోజకవర్గంలో పాటు, ఇతర నియోజకవర్గాలకు చెందిననిరుపేద అనారోగ్య బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆయన భరోసా కల్పిస్తున్నారు.మంథని మండలనీ వెంకటాపూర్ గ్రామానికి చెందిన తాల్లపల్లి శంకరమ్మ బ్రెయిన్ కి సంబంధించిన అనారోగ్యంతోబాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చికిత్స పొందుతు సహాయం కొరకు మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను సంప్రదించగా వెంటనే ఆయన స్పందించి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా వైద్య ఖర్చుల నిమిత్తనీ వీరికి 2 లక్షలరూపాయల ఎల్ఓసి మంజూరు చేయించారు. మంగళవారంమంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆస్పత్రి సహాయకులు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎల్ఓసి పత్రాలను వారికి అందజేశారు. రెండు లక్షలరూపాయలు మంజూరు చేపించి అండగా నిలిచినా మంత్రి శ్రీధర్ బాబు కు శంకరమ్మ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

# జగన్‌కు బీజేపీకి దగ్గర సంబంధాలు

**విశాఖపట్నం** జగన్ మోహన్ రెడ్డికి, బీజేపీకి సన్నిహిత సంబంధాలు ఉన్నాయని ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు అన్నారు.ముఖ్యమంత్రి అయిన తరువాత జగన్ రాజశేఖరరెడ్డి మరణంపై ఎప్పుడూ మాట్లాడలేదు.. వివేకానందరెడ్డి మరణంలోకూడా జగన్ మోహన్ రెడ్డి ద్వంద వైఖరితో వ్యవహరిస్తున్నారని విమర్శించారు.షర్మిల కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయిన తరువాత లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని గిడుగు రుద్రరాజు ఆగ్రహం వ్యక్తంచేశారు. రిలయన్స్ సంస్థకు చెందిన వ్యక్తికి రాజ్యసభ ఇవ్వడంతో జగన్ మోహన్ రెడ్డి చిత్తశుద్ధి అర్థమైందని విమర్శించారు. తాడేపల్లి నుంచి బయటకు వస్తే ఏపీలో ఏం జరుగుతుందో సీఎం జగన్ కు అర్థమవుతుందనిసూచించారు. రేపు ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారని, కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం మేధావి వర్గం కలిసి వస్తున్నాయని అన్నారు. గాజువాకతో పాటు రాష్ట్రంలో వివిధ నియోజకవర్గాల నుంచిచేరికలు ఉంటాయని గిడుగు రుద్రరాజు చెప్పారు.రాహుల్ గాంధీ మరోసారి భారత జోడో న్యాయ యాత్ర చేయబోతున్నారని, జనవరి 14న మణిపూర్ లో యాత్ర ప్రారంభమై 66 రోజులు యాత్ర ఉంటుందని గిడుగు రుద్రరాజు చెప్పారు. 17రాష్ట్రాల మీదగా 337 నియోజకవర్గాల్లో 6,700 కిలో మీటర్లలో జోడో న్యాయ యాత్ర ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ నేత జేడీ శీలం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని ప్రజలు స్వాగతిస్తున్నారనిఅన్నారు. ఏపీలో కూటమి ఏర్పాటు చేస్తున్నామని, విభజన చట్టంలో అంశాలు ఎందుకు అమలు చెయ్యలేదో చెప్పాలని అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో బీజేపీ ఏపీకి అన్యాయం చేస్తుందని విమర్శించారు.

# తిరుమలలో ప్రముఖులు

**తిరుమల** తిరుమల శ్రీవారిని సినీ నటుడు సుధీర్ బాబు దర్శించుకున్నారు.ఇవాళ ఉదయం విఐపి విరామ సమయంలో సుధీర్ బాబు కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన సుధీర్ బాబు మీడియాతో మాట్లాడుతూ.. ఏడాదిలో ఒక్కసారైనా శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తుంది.. నూతన సంత్సరంలో అందరూ బాగుండాలని స్వామి వారిని వేడుకున్నా, అరోంహార సినిమా చిత్రీకరణ జరుగుతుందని, త్వరలో ఆ సినిమా విడుదల కాబోతున్నట్లు సుధీర్ బాబు చెప్పారు

సినీ నటి సురేఖ వాణి తన కుటుంబంతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. నడక దారిన శ్రీవాణి శ్రీవారిని చేరుకున్నారు. అలాగే శ్రీవారికి తన తలనీలాలను కూడా అర్పించారు. అనంతరం తోటి భక్తులతో కలిసి కుటుంబంతో సహా శ్రీవారిని దర్శించుకున్నారు. ఆ తరువాత అక్కడ ఫోటోలు అడిగినవారికి ఫోటోలు ఇచ్చి వారిని సంతోష పరిచారు. ప్రస్తుతం అందుకు సంబంధించిన ఫోటోలు వీడియోలు నెట్టింట వైరల్ గా మారాయి.

# మంచు..వాన.. తిరుమల ఘాట్ లో ఇబ్బందులు

**తిరుమల** ఒకవైపు దట్టమైన మంచు... మరోవైపు ఎడతెరిపిలేని వర్షం... తిరుమల కొండను ఉక్కిరిబిక్కిరి చేశాయి. ఘాట్‌రోడ్లలో ముందు వెళుతున్న వాహనాలు, వ్యక్తులు కనిపించక వాహనదారులు ఇబ్బంది పడ్డారు. చలితీవ్రత కూడా పెరగడంతో భక్తులు పిల్లలు, వృద్ధులు ఇబ్బంది పడ్డారు. ఇక కొండపై వేకువజామున మొదలైన వర్షం ఎడతెరిపిలేకుండా దంచికొట్టింది. ఆలయ ప్రాంతంతో పాటు మాడవీధులు, కాటేజీలు, రోడ్లు, పార్కులు జలమయమయ్యాయి.

# మళ్లీ జిల్లాల పునఃవ్యవస్థీకరణ

సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని చేసే పునర్ వ్యవస్థీకరణలో ఎన్ని జిల్లాలు ఎగిరిపోతాయో మొత్తంగా ఎన్ని జిల్లాలు ఉంటాయి అన్నది ఇప్పుడు చర్చనీయాంశమైంది. ఏపీలో మాదిరిగా పార్లమెంటు నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మార్చుతారా లేక మరేదైనా విధానాన్ని ప్రామాణికంగా తీసుకుని జిల్లాలను పునర్ వ్యవస్థీకరిస్తారా అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ అయింది.

# అమెరికాకు అందని జాబిలి

నింగిలోకి పంపించిన పెరిగ్రిన్ వ్యోమనౌక దాని కీలక ప్రొపెల్లెంట్‌ను కోల్పోయిందని ఈ ప్రయోగాన్ని అభివృద్ధి చేసిన ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ అనే ప్రైవేటు కంపెనీ వెల్లడించింది. ఇంధన లీక్ కారణంగా ల్యాండర్ థ్రస్టర్లు నిర్దేశిత క్రమంలో పనిచేయడం లేదని తెలిపింది. దీంతో పెరిగ్రిన్ వ్యోమనౌకను చంద్రుడిపై దింపాలన్న లక్ష్యాన్ని విరమించుకుంటున్నట్లు ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ ఒక ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ మిషన్ లక్ష్యాలను ప్రస్తుతం పునఃసమీక్షించే పనిలో ఉన్నట్లు వెల్లడించింది. ఇంధన లీక్ కారణంగా వ్యోమనౌక కీలక ప్రొపెల్లెంట్‌ను కోల్పోయిందని ఆ సంస్థ తెలిపింది. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్ స్పేస్ ఫోర్స్ స్టేషన్ నుంచి సోమవారం వుల్కన్ రాకెట్ ద్వారా పెరిగ్రిన్ వ్యోమనౌక అంతరిక్షంలోకి ప్రయాణించింది. సరిగ్గా పెరిగ్రిన్ వ్యోమనౌక నింగిలోకి ఎగిరిన 7 గంటల తర్వాత సమస్య తలెత్తింది. ల్యాండర్‌కు సంబంధించిన సోలార్ ప్లేట్ సూర్యుడికి ఎదురుగా లేదని శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రొపెల్లెంట్ కోల్పోవడం వల్లే ఈ సమస్య తలెత్తినట్లు తేల్చారు. దీంతో సోలార్ ప్లేట్‌పై సూర్యకాంతి పడక పెరిగ్రిన్ బ్యాటరీల ఛార్జింగ్ కోసం కావాల్సిన విద్యుదుత్పత్తి జరగడం లేదని వెల్లడించారు. అయితే వెంటనే రంగంలోకి దిగిన శాస్త్రవేత్తలు బ్యాటరీల సమస్యను పరిష్కరించారు. అయినా ప్రొపెల్లెంట్ లేకపోవడంతో ఏర్పడిన ప్రధాన సమస్యను మాత్రం ఏమీ చేయలేకపోయారు.అయితే సమయానికి అనుగుణంగా పెరిగ్రిన్ దిశను మార్చే యాటిట్యూడ్ కంట్రోల్ సిస్టమ్‌లోని థ్రస్టర్లు ఇంధనం లీకేజీ కావడంతో నిర్దేశిత క్రమంలో పనిచేయడం లేదని ఆస్ట్రోబోటిక్ సంస్థ ప్రకటించింది. అయితే ఆ థ్రస్టర్లు గరిష్ఠంగా మరో 40 గంటలు మాత్రమే పనిచేసే అవకాశం ఉందని వెల్లడించింది. ఆ తర్వాత సూర్యుడికి అభిముఖంగా పెరిగ్రిన్ వ్యోమనౌక దిశను మార్చడం కుదరదని ఫలితంగా విద్యుదుత్పత్తి ఆగిపోతుందని తెలిపింది. అయితే ఆ 40 గంటలలోపే పెరిగ్రిన్ వ్యోమనౌకను వీలైనంతంగా చంద్రుని వద్దకు తీసుకెళ్లడమే తమ ముందు ఉన్న ప్రస్తుత లక్ష్యమని ఆస్ట్రోబోటిక్ వివరించింది. ఈ పెరిగ్రిన్ ల్యాండర్‌ను చంద్రుడిపై దించేందుకు 108 మిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో రూ.900 కోట్లకు ఆస్ట్రోబోటిక్ టెక్నాలజీ సంస్థతో నాసా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ పెరిగ్రిన్ వ్యోమనౌక ఎత్తు 6 అడుగులు. ఈ పెరిగ్రిన్‌లో చంద్రుడిపై నీటి జాడలను శోధించే 'పెరిగ్రిన్ అయాన్ మాస్ స్పెక్ట్రోమీటర్' సహా పలు పరికరాలను నింగిలోకి పంపించారు. వాటితోపాటు ఎవరెస్ట్ పర్వతం నుంచి సేకరించిన రాయి ముక్క, చిన్న రోవర్లు, మెక్సికోకు చెందిన రోబోలు, వికీపీడియా కాపీ, ఒక బిట్‌కాయిన్, కొన్ని ఫొటోలు, డ్రాయింగ్స్, ఆడియో రికార్డింగ్‌లు పెరిగ్రిన్ వ్యోమనౌకలో పంపించారు. వీటితోపాటు అమెరికా మాజీ అధ్యక్షులు జాన్ ఎఫ్ కెనెడీ, జార్జ్ వాషింగ్టన్, ఐజన్‌హోవర్, స్టార్ ట్రెక్ టీవీ సీరియల్ సృష్టికర్త జీన్ రాడన్ బెర్రీ, ప్రముఖ సైన్స్ కాల్పనిక సాహిత్య రచయిత ఆర్థర్ సి క్లార్క్‌కు సంబంధించిన అవశేషాలు, డీఎన్ఏనూ తీసుకెళ్లింది.

# ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్‌కు నోటీసులు

ఇది అక్కడితో ఆగట్లేదు. మరో అడుగు ముందుకు పడింది. అగ్రిమెంట్లల్లో ఉన్న లోపాలపై విచారణను చేపట్టింది. ఫార్ములా–ఇ రేసును నిర్వహించడానికి ఏకంగా 46 కోట్ల రూపాయల మొత్తాన్ని హెచ్ఎండీఏకు ఎందుకు మంజూరు చేయాల్సి వచ్చిందనే విషయంపై ఆరా తీస్తోంది ప్రభుత్వం. ట్యాక్స్ మొత్తాన్ని కూడా కలుపుకొంటే మరో తొమ్మిది కోట్ల రూపాయలు దీనికి అదనం. ఫార్ములా ఈ రేస్ నిర్వాహకులతో ఒప్పందాలు కూడా కుదరకముందే, హెచ్ఎండీఏ డైరెక్టర్ల బోర్డు ఆమోదం పొందకుండానే ఇన్ని కోట్ల రూపాయల మొత్తాన్ని హెచ్ఎండీఏకు బదలాయించడాన్ని తీవ్రంగా పరిగణనలోకి తీసుకుంది. ఈ నేపథ్యంలో హెచ్ఎండీఏ మాజీ కమిషనర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్‌కు మెమొను జారీ చేసింది ప్రభుత్వం. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మెమొ నంబర్ 350/స్పెషల్ సీ/ఏ2/2023ని ఆయనకు పంపించారు. వారం రోజుల్లో వివరణ ఇవ్వాలని సూచించారు. అరవింద్ కుమార్ హెచ్ఎండీఏ కమిషనర్‌గా ఉన్నప్పుడే ఈ ఒప్పందాలు కుదిరాయని చెబుతున్నారు. 2022లో తెలంగాణ ప్రభుత్వం ఎఫ్ఐఏ ఫార్ములా–ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రతినిధులతో ఒప్పందాన్ని కుదుర్చుకున్న విషయం తెలిసిందే. ఎలక్ట్రిక్ కార్ల రేసింగ్ ఇది. న్యూయార్క్, లండన్, బెర్లిన్, రోమ్, సియోల్‌లల్లో మాత్రమే ఈ ఫార్ములా–ఈ రేసింగులు సాగుతున్నాయి. వాటి సరసన హైదరాబాద్‌ను కూడా చేర్చాలనే ఉద్దేశంతో అప్పటి కేసీఆర్ ప్రభుత్వం ఈ రేస్‌కు ఆతిథ్యాన్ని ఇచ్చింది. గత ఏడాది ట్యాంక్ బండ్ పరిసరాల్లో ఈ రేస్ నిర్వహించారు. మలి విడతలో ఈ ఏడాది ఫిబ్రవరి 10వ తేదీన దీన్ని జరపాల్సి ఉంది. ఈ లోగా– ఆర్థిక అవకతవకలను చోటు చేసుకున్నట్లుగా భావించడంతో ఈ ఒప్పందాలన్నింటినీ రద్దు చేసింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. విచారణకు ఆదేశించింది.

# ఈసీని కలిసిన చంద్రబాబు పవన్ కల్యాణ్

## సొంత సైన్యంతో ఎన్నికలు

గతంలో ప్రభుత్వ అరాచకాలకు స్టేట్ ఎలక్షన్ కమిషనర్ పని చేయలేక కేంద్ర భద్రత అడిగిన విషాయన్ని ఎన్నికల సంఘం దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. పోలింగ్ విధుల కోసం దేశవ్యాప్తంగా టీచర్స్‌ను, ప్రభుత్వ ఉద్యోగులను నియమిస్తుంటారని ఇక్కడ మాత్రం సొంత మనుషులను నియమిస్తున్నారని తెలిపారు. తను ఎంపిక చేసుకున్న సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో ఎన్నికల తంతు నిర్వహించాలనే పన్నాగానికి సిద్ధమైనట్టు వివరించారు.

## బీఎల్‌వోలుగా మహిళా పోలీసులు

బీఎల్‌వోలుగా ఉపాధ్యాయులు, ప్రభుత్వాధికారులు నియమించేవాళ్లని గుర్తు చేశారు చంద్రబాబు. అలాంటి అప్పుడు తప్పులు చాలా తక్కువ జరిగేవని తప్పులు జరిగే చర్యలు తీసుకుంటారనే భయంతో వాళ్లంతా పర్ఫెక్ట్‌గా పని చేసే వాళ్లను తెలిపారు. ఇప్పుడు మాత్రం బీఎల్‌వోలుగా మహిళా పోలీసులను నియమించారని పేర్కొన్నారు. 83 నియోజకవర్గాల్లో మహిళా పోలీసులే బీఎల్‌వోలుగా ఉన్నారని తెలిపారు. వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో కలెక్టర్లతోపాటు ప్రభుత్వ సిబ్బంది పాల్గొంటున్నారని అందరూ క్యాంపెయిన్ చేస్తున్నారని వివరించారు.

## టీడీపీ, జనసేన నేతలపై కేసులు

టీడీపీ, జనసేన నేతలపై ఆరేడు వేల కేసులు పెట్టారని తెలిపారు చంద్రబాబు. ఒక్క పుంగనూరులోనే 250 మందిపై కేసులు ఉన్నాయి వీరిలో 200 మంది జైలుకు వెళ్లి వచ్చారన్నారు. ఇప్పుడ బైండ్ ఓవర్ కేసులు పెడుతున్నారు.

ఎలక్షన్‌లో ఎవరూ పని చేయకుండా చేస్తున్నారన్నారు. ఇది జరిగితే ప్రజాస్వామ్య ఖూనీ అయిపోయినట్టేనన్నారు.

## ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి మానిటర్ చేయాలి

తెలంగాణలో ఎన్నికలు జరిగినట్టు కూడా తెలియకుండా పర్ఫెక్ట్‌గా జరిగాయి. ఇక్కడ కూడా అలాంటి ప్రయత్నాలు చేయాలని సూచించారు. అన్నింటినీ విన్న ఈసీ సభ్యులు ప్రజాస్వామ్యాన్ని కాపాడేలా పని చేస్తామన్నారు.

అవసరమైతే సెంట్రల్ పోలీసు అబ్జర్వర్‌లను పంపించారని చంద్రబాబు రిక్వస్ట్ పెట్టారు. ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు మానిటర్ చేయాల్సి ఉందని ఒక్క దొంగ ఓటు ఉన్న ఈసీ దృష్టికి తీసుకెళ్తామన్నారు. కోర్టుకైనా వెళ్లి తప్పు చేస్తే వారికి శిక్ష పడే వరకు నిద్రపోమన్నారు. ఈసీ సభ్యులు రాష్ట్ర ప్రజలకు భరోసా ఇచ్చేలా మాట్లాడారని అన్నారు. కచ్చితంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపినట్టు వివరించారు.

## రెండు చోట్ల ఓటు వేస్తే తప్పు

హైదరాబాద్‌లో ఓటు వేసిన వాళ్లు ఇతర ప్రాంతాల్లో ఓటు వేసిన వాళ్లు ఏపీలో ఓటు వేస్తారన్న ఆరోపణలపై స్పందించారు చంద్రబాబు.

రెండు చోట్ల ఓటు వేయడం తప్పని అలాగని అక్కడ ఓటు వేయకుండా ఉన్న వారికి అవకాశం ఇవ్వకపోవడం కూడా తప్పే అన్నారు. ఇలాంటి ఆరోపణలు ఎన్నైనా చేయవచ్చని అయితే ఓటు వేసినప్పుడు నోటీసు ఇచ్చి చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతే కానీ నేరుగా డిలీట్ చేయడం తప్పని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సంఘ చేయాల్సిన పనిని వైసీపీ ఎలా చేస్తుందని విమర్శించారు. వేరే ప్రాంతాలకు వలస వెళ్లిన వాళ్లు ఇక్కడకు వచ్చి ఓటు వేయకూడదా అక్కడ వేయకుండా ఇక్కడ వేస్తే తప్పేంటీ? అని నిలదీశారు.

# స్వర్ణయుగం కోసం నాతో కలిసి రండి

ఓర్వకల్లుకు 15 నెలల్లోనే విమానాశ్రయం తెచ్చాం. 6 మెగావాట్లతో సోలార్ పార్క్ తెచ్చేందుకు ప్రయత్నించామని వాటన్నింటినీ నిలుపుదల చేశారని జగన్ పై మండిపడ్డారు. స్థానిక వనరులు వాడుకుంటే బయటకు వెళ్లి పనిచేసే అవసరం లేదన్నారు. జగన్ వచ్చాక సీమకు ఒక్క ప్రాజెక్టు అయినా వచ్చిందా?ప్రాజెక్టులపై మ ఖర్చు చేసిన దానిలో 20 శాతం కూడా జగన్ ఖర్చు చేయలేదు. రాయలసీమ ద్రోహి జగన్ అని మండిపడ్డారు.అనర్థాలను అందలం ఎక్కించి అనేక బాధలు పడుతున్నామని భస్మాసురుడి లాంటి నేతను తెచ్చుకుని కష్టాలు పడుతున్నామన్నారు. ఒక్క ఛాన్స్ అంటే అందరూ నమ్మి జగన్?కు ఓటేశారని ఒక్కసారే అని కరెంట్ తీగలు పట్టుకుంటే షాక్ తప్పదన్నారు. రాయలసీమకు 350 టీఎంసీల నీరు ఇవ్వాలనేది తన లక్ష్యమన్నారు. గోదావరి నీటిని బనకచర్లకు తెస్తామని నీళ్లు ఉంటే చాలు రాయలసీమ రైతులు బంగారం పండిస్తారన్నారు. రాయలసీమ రైతులు పండ్ల తోటలు, కూరగాయలు పండించాలని 90 శాతం రాయితీతో డ్రిప్ ఇరిగేషన్ ఇచ్చింది తామేనని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక హార్టీకల్చర్ సాగు బాగా తగ్గిందని అసంతృప్తి వ్యక్తం చేశారు. మీ భూమి పాస్?బుక్?లో జగన్ బొమ్మ ఎందుకు? మీ భూముల రికార్డులు తారుమారు చేసి అమ్ముకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఏటా జనవరిలో జాబ్ క్యాలెండర్ అన్నారు మెగా డీఎస్?సీ అన్నారు ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదన్నారు. ఈ ప్రభుత్వ వేధింపులతో అమరాజా, జాకీ కంపెనీలు పారిపోయాయని తిరుపతిని ఆటోమొబైల్ హబ్ చేయాలని అనేక కంపెనీలు తెచ్చానని గుర్తు చేశారు. యువత భవిష్యత్తుకు తనదీ గ్యారంటీ అని యువత టీడీపీ–జనసేన జెండా పట్టుకుని ప్రజల్లో చైతన్యం తేవాలి పిలుపునిచ్చారు. మీ పిల్లలకు ఉద్యోగాలు రావాలంటే నాతో కలిసి నడవాలని పిలుపునిచ్చారు. నంద్యాల జిల్లాలో రెడ్లకు ఏమైనా న్యాయం జరిగిందా? వైసీపీ పరిపాలనలో అన్ని ప్రజలు దెబ్బతిన్నారన్నారు. ఈ ఐదేళ్లలో మీ జీవతాల్లో ఏదైనా మార్పు వచ్చిందా? అని ప్రశ్నించారు. జగన్ మాయ మాటలకు మరోసారి మోసపోయేవారు ఎవరూ లేరని స్పష్టం చేశారు. దళితులకు భూములు కొని ఇచ్చాం – ఎస్సీ వర్గీకణ చేసి అందరికీ న్యాయం చేశామన్నారు. జగన్, షర్మిల గొడవ పడి మాపై విమర్శలు చేస్తున్నారని విమర్శించారు. జగనన్న వదిలిన బాణం ఇప్పుడు ఎక్కడ తిరుగుతోందని ప్రశ్నించారు. తోడబుట్టిన చెల్లికి ఆస్తి ఇవ్వకుండా గొడవలు పెట్టుకుని తిరిగి మాపై ఆరోపణలు చేస్తున్నారన్నారు. వివేకాను హత్య చేసి అనేక డ్రామాలు చేసి అనేక డ్రామాలు ఆడారు వివేకా కుమార్తె, సీబీఐ అధికారులపైనా కేసులు పెట్టారు ఆరోపణలు చేసిన రిలయన్స్ కంపెనీ మనిషికే ఎంపీ ఇచ్చారని విమర్శలు గుప్పించారు.

# ఓ సంస్థ లబ్ధి కోసమే ఫార్ములా ఈ రేసింగ్

. సెక్రటరియేట్ బిజినెస్ రూల్స్ ప్రకారం ఫార్ములా ఈ–రేస్‌కు అనుమతి లేదని భట్టి విక్రమార్క అన్నారు. వాళ్లు ఎవరో హైదరాబాద్‌కు వచ్చి వెళ్లడానికి రూ.100 కోట్లు కట్టాలా? అని ప్రశ్నించారు. ఇది బిజినెస్ రూల్స్‌కు విరుద్ధమైనదని భట్టి అన్నారు. ప్రతి పైసా రాష్ట్ర ప్రజల అవసరాల కోసం ఖర్చు చేస్తామని స్పష్టం చేశారు. ఫార్ములా ఈ రేస్ నిర్వహించడం వల్ల రాష్ట్రానికి ఎలాంటి ఆదాయం ఉండదని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఒప్పందం ప్రకారం ప్రభుత్వం ట్రాక్ సదుపాయం కల్పించాలని అన్నారు. గత ప్రభుత్వం ట్రై పార్టీ ఒప్పందాన్ని బై పార్టీ అగ్రిమెంట్ గా మార్చిందని భట్టి ధ్వజమెత్తారు. ఫార్ములా ఈ రేస్ కు సంబంధించి ప్రభుత్వం రూ.110 కోట్లు చెల్లించాలని, ఈ రేస్ కు డబ్బులు చెల్లించి అనుమతులు ఇప్పించాలని ఒప్పందంలో ఉందని తెలిపారు.

# వైసీపీ మూడో జాబితాపై కసరత్తు

ప్రకటించే అవకాశం కనిపిస్తోంది. దీంతో వైసీపీ నేతల్లో టెన్షన్ కనిపిస్తోంది. మూడో జాబితాపై వారం రోజులుగా విస్తృతంగా కసరత్తు చేస్తోంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. సీఎంవో నుంచి పిలుపు వచ్చిన నేతలంతా మూడు, నాలుగు రోజులుగా తాడేపల్లి క్యాంప్ ఆఫీసుకు క్యూకట్టారు. సీఎం జగన్, ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డితో భేటీ అయ్యారు. నియోజకవర్గాల్లో పరిస్థితులను ఆరా తీస్తూ మార్పులు–చేర్పుల గురించి వివరించారు. స్థానికంగా వ్యతిరేకత ఉన్న నాయకులను పక్కనపెడుతున్నారు. అసంతృప్తులను బుజ్జగిస్తున్నారు. ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేకపోయినా గెలిచిన తర్వాత తగిన ప్రాధాన్యత ఇస్తామంటూ నచ్చజెప్తున్నారు. మార్పులు–చేర్పుల విషయంలో సీఎం క్యాంప్ ఆఫీసుకు క్యూ కడుతున్న ఎమ్మెల్యేలతో తాడేపల్లిలో రాజకీయం వేడెక్కింది.

## అసంతృప్తులకు బుజ్జగింపులు

మరోవైపు సోమవారం జనవరి 8వ తేదీ పెనమలూరు పంచాయితీని కూడా పరిష్కరించింది హైకమాండ్. పార్టీ సీనియర్ నేత పార్థసారథిని తాడేపల్లి క్యాంప్ ఆఫీసుకు పిలిపించుకుని మాట్లాడారు పార్టీ పెద్దలు. పార్థసారథి సీటు మార్పుపై వస్తున్న వార్తలన్నీ అవాస్తవమేనని స్పష్టం చేశారు. అభ్యర్థులకు చెప్పిన తర్వాతే సీఎం జగన్ నిర్ణయం తీసుకుంటున్నారని చెప్పారు. పార్థసారథిని బుజ్జగించి పెనమలూరు పంచాయితీకి ఫుల్‌స్టాప్ పెట్టారు. ఇక నరసరావుపేట ఎమ్మెల్యే టికెట్‌ను గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికే ఫైనల్ చేసింది వైసీపీ అధిష్ఠానం. గోపిరెడ్డి, ఆయన వ్యతిరేకవర్గం నేతలతో సమావేశమైన విజయసాయిరెడ్డి నరసరావుపేట టికెట్‌ను గోపిరెడ్డికే కేటాయిస్తున్నట్టు స్పష్టం చేశారు. అధిష్టానం నిర్ణయం మేరకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. విజయసాయిరెడ్డి నచ్చజెప్పడంతో కలిసిపనిచేసేందుకు అంగీకరించారు. అందరినీ కలుపుకుని జగన్‌ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు కృషిచేస్తామని గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. మరోవైపు విజయనగరం జిల్లా ఎస్ కోట పంచాయితీపై ఫోకస్ పెట్టిన మంత్రి బొత్స సత్యనారాయణ. ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు, ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు మంత్రి బొత్సను కలిసి మాట్లాడారు. రెండు వర్గాలకు సర్దిచెప్పారు మంత్రి బొత్స.

## ఎంపీ స్థానాల్లో మార్పులు-చేర్పులపై కసరత్తు

అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో పాటు ఎంపీ స్థానాలపై కూడా కసరత్తు చేస్తోందని వైఎస్ఆర్‌సీపీ. నెల్లూరు ఎంపీగా పోటీ చేస్తున్నట్టు వైసీపీ రాజ్యసభ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. బాపట్ల నుండి నందిగం సురేష్, తిరుపతి నుండి గురుమూర్తి, కడప నుండి అవినాష్ రెడ్డి, రాజంపేట నుండి మిథున్‌రెడ్డి పేర్లు ఫైనల్ అయినట్టే. ఇక అనంతపురం ఎంపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా శంకర్‌నారాయణ, హిందూపురం ఇన్‌ఛార్జ్‌గా శాంత, అరకు ఇన్‌ఛార్జ్‌గా భాగ్యలక్ష్మిని ఇప్పటికే అధికారికంగా ప్రకటించింది వైఎస్ఆర్‌సీపీ హైకమాండ్. నరసరావుపేట నుంచి మోదుగుల వేణుగోపాలరెడ్డి, కర్నూల్ ఎంపీ బరిలో గుమ్మనూరి జయరాం, నరసాపురం నుంచి గోకరాజు రంగరాజు, రాజమండ్రి బరిలో అనుసూరి పద్మలత, ఒంగోలు నుంచి మద్దిసెట్టి వేణుగోపాల్, విక్రాంత్‌రెడ్డి పేర్లను పరిశీలిస్తున్నారు. విజయనగరం నుండి చిన్న శీను, అనకాపల్లి నుండి కరణం ధర్మశ్రీ పోటీ చేసే అవకాశం కనిపిస్తోంది. విజయవాడ టికెట్‌ను బీసీకి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నా అభ్యర్థిని ఇంకా ఫైనల్ చేయలేదు. విశాఖపట్నం పార్లమెంటు బరిలో బొత్స ఝాన్సీ, గుంటూరు నుంచి లావు శ్రీకృష్ణ దేవరాయలును పోటీ దింపే యోచనలో ఉంది వైఎస్ఆర్‌సీపీ. అయితే.. గుంటూరు నుంచి పోటీకి శ్రీకృష్ణ దేవరాయలు ఒప్పుకునే పరిస్థితి కనిపించడంలేదు. ఎంపీ స్థానాల్లో పోటీకి సినిమా రంగం నుంచి కూడా పలువురికి అవకాశం కల్పించే యోచనలో ఉంది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ. మచిలీపట్నం నుంచి టాలీవుడ్ దర్శకుడు వీవీ వినాయక్‌ను పోటీకి దించేందుకు చర్చలు జరుగుతున్నట్టు సమాచారం. అలాగే నంద్యాల నుంచి నటుడు అలీ, కాకినాడ నుండి చలమలశెట్టి సునీల్ పేర్లు వినిపిస్తున్నాయి.

# కెసిఆర్‌కు పట్టిన గతే జగన్‌కు పడుతుంది

**అమరావతి :** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఏపి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పై సంచలన వ్యాఖ్యలు చేసారు. తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వని వారు ఓటమి పాలయ్యారు అని వ్యాఖ్యలు చేసారు.కేసీఆర్ సీఎంగా ఉండగా కలిసేందుకు 80 సార్లు అపాయింట్మెంట్ అడిగినా ఇవ్వలేదన్నారు. తనకు అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్ చివరకు మాజీ సీఎం అయ్యారని గుర్తుచేశారు. ఒకవేళ జగన్ కూడా తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే కేసీఆర్ తరహాలోనే జగన్ మాజీ సీఎం అవుతారని కేఏ పాల్ జోస్యం చెప్పారు.ఏపీ సీఎం జగన్‌ను కలిసేందుకు ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ తాడేపల్లి వెళ్లారు. అయితే సీఎంను కలిసేందుకు అనుమతి లేదని పోలీసులు కేఏ పాల్‌కు తెలిపారు. అంతేకాకుండా క్యాంప్ కార్యాలయం నుంచి వెంటనే వెళ్లిపోవాలని తెలిపారు. అంతకుముందు సీఎం జగన్ అపాయింట్‌మెంట్ కోసం క్యాంప్ ఆఫీస్ వద్ద కేఏ పాల్ గంటకు పైగా వేచి చూశారు. సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో క్యాంప్ కార్యాలయం నుంచి నిరాశగా తిరిగి వెళ్లిపోయారు.కాగా ఎంతో మంది దేశాధినేతలు తాను అడగ్గానే అపాయింట్‌మెంట్ ఇచ్చారని కేఏ పాల్ అన్నారు. ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా సైతం తనకు అడగ్గానే అపాయింట్‌మెంట్ ఇచ్చారని.. కానీ కేసీఆర్ సీఎంగా ఉండగా కలిసేందుకు 80 సార్లు అపాయింట్మెంట్ అడిగినా ఇవ్వలేదన్నారు. తనకు అపాయింట్ మెంట్ ఇవ్వని కేసీఆర్ చివరకు మాజీ సీఎం అయ్యారని గుర్తుచేశారు. ఆయన మాజీ సీఎం అయ్యాకే తనకు అపాయింట్ మెంట్ ఇచ్చారన్నారు. ఒకవేళ జగన్ కూడా తనకు అపాయింట్‌మెంట్ ఇవ్వకపోతే కేసీఆర్ తరహాలోనే జగన్ మాజీ సీఎం అవుతారని కేఏ పాల్ జోస్యం చెప్పారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తనకు అపాయింట్‌మెంట్ ఇచ్చారని కొనియాడారు. అయితే జగన్ అపాయింట్ మెంట్ కోసం రెండు రోజుల పాటు విజయవాడలోనే ఉండి వేచి చూస్తానని స్పష్టం చేశారు. అపాయింట్మెంట్ ఇస్తే సీఎంతో కొన్ని ముఖ్య విషయాలు చర్చిస్తానని.. రహస్యాలు చెబుతానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో జగన్ 175 సీట్లు గెలుస్తారో లేదా 75 సీట్లు గెలుస్తారో.. లేదా 25 సీట్లు మాత్రమే గెలుస్తారో తనకు తెలియదని కేఏ పాల్ వ్యాఖ్యానించారు.

# కాళేశ్వరంపై విచారణకు సిట్టింగ్ జడ్జిని కేటాయించండ

నిర్మాణంలో లోపాలు అనే అంశాలపై జ్యూడిషియల్ ఎంక్వైరీ చేయాలని ప్రభుత్వం కోరుతోంది. అయితే ఇలాంటి వాటికి హైకోర్టు న్యాయమూర్తుల్ని కేటాయిస్తుందా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. రిటైర్డ్ న్యాయమూర్తులతో విచారణ చేయించడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంది. ఇప్పటికే విజిలెన్స్ అధికారులు తమ పని ప్రారంభించారు. మేడిగడ్డ బ్యారేజీ కుప్పకూలిన ఘటనపై విజిలెన్స్ విచారణకు తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని పలు ఇరిగేషన్ కార్యాలయాల్లో విజిలెన్స్ అధికారులు సోదాలు నిర్వహించారు. జలసౌధలోని తెలంగాణ నీటిపారుదల శాఖ కార్యాలయానికి విజిలెన్స్ అధికారులు వెళ్లి తనిఖీలు చేస్తున్నారు. ఈఎన్సీ మురళీధర్ రావు కార్యాలయంలో విజిలెన్స్ అధికారులు సోదాలు చేస్తున్నారు. కార్యాలయంలోని రెండు, నాలుగో అంతస్తుల్లో విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు.హైదరాబాద్ తో పాటు జిల్లా ఇరిగేషన్ కార్యాలయాల్లో 12 ప్రత్యేక విజిలెన్స్ బృందాలతో తనిఖీలు చేపట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్టు కార్యాలయాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీలు కొనసాగుతున్నాయి. మహదేవ్ పూర్ లోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో అధికారుల బృందం రికార్డులు, విలువైన పత్రాలను పరిశీలిస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ, కన్నెపల్లి పంపుహౌస్‌లకు సంబంధించిన కార్యాలయాల్లో అధికారుల బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఇటీవల మేడిగడ్డ బ్యారేజీని పరిశీలించిన మంత్రుల బృందం అక్కడ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కూడా ఇచ్చింది. ఈ క్రమంలో విజిలెన్స్ విచారణకు ఆదేశించడం ఆసక్తికర పరిణామంగా మారింది. కాళేశ్వరం అవినీతిపై విచారణ జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. ఆ తర్వాత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కూడా ఇదే ప్రకటన చేశారు. ఇటీవల మేడిగడ్డలో మంత్రుల బృందం పర్యటించింది. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణానికి రూ.4600 కోట్లు ఖర్చు చేశామని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. పరిశీలన అనంతరం ఒక స్తంభం 1.2 మీటర్ల మేర కుంగిపోయినట్లు తేలింది. మేడిగడ్డ ప్రాజెక్టు ఆగిపోవడంపై విచారణలో దోషులుగా తేలిన వారిపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. హైకోర్టు సీజే నుంచి వచ్చే స్పందనను బట్టి కాళేశ్వరంపై తదుపరి విచారణ ముందుకు సాగే అవకాశం ఉంది.

# ఖమ్మంలో వర్గ పోరాటంతోనే పరాజయం

స్థానంపై సమీక్ష చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడంతోపాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీతో చేజారిపోయాయని, ఇంకా కొన్నిచోట్ల మరికొన్ని కారణాలచేత కోల్పోయామని కేటీఆర్ చెప్పారు. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని, సమీక్షించుకుని ముందుకు సాగుదామని పార్టీ నాయకులు, శ్రేణులకు కేటీఆర్ సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నెలదాటింది. అధికారంలోకి వచ్చిన మరుసటిరోజు మా వాగ్దానాలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.. ఎస్సీ, ఎస్టీ, బీసీ ఇతర వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో కాలాయపన దిశగా అడుగులేస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం నెల రోజుల పోకడ ఇదే విధానాన్ని స్పష్టం చేస్తుందని కేటీఆర్ అన్నారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు రాజకీయ అస్తిత్వంగా నిలిచిన బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను గెలిపించిందని, పదేళ్ల అనతికాలంలోనే దేశానికే ఆదర్శంగా నిలబెట్టిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు తెలంగాణ గళం బీఆర్ఎస్ తెలంగాణ బలమూ బీఆర్ఎస్సే అన్నారు.రాబోయే ప్రతి అడుగులో కేసీఆర్ దళంగా ఐకమత్యంగా ముందుకు సాగుదామని కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ సాధించిన ఘనతను ప్రతిష్టను వెలుగొందుతున్న ప్రభకు ఏమాత్రం భంగం కలిగించకుండా చూసుకోవాల్సిన బాధ్యత బీఆర్ఎస్ కార్యకర్తలదే అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందామని కేటీఆర్ సూచించారు. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైందని, ఇదిలాగే కొనసాగే పరిస్థితి ఉన్నదని, ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలంలో కోల్పోయే లక్షణం కాంగ్రెస్ పార్టీ సొంతమని కేటీఆర్ ఎద్దేవా చేశారు. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీని తిరస్కరించి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన ప్రజలు కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రెస్ పార్టీ మీద విశ్వాసాన్ని కోల్పోయారని కేటీఆర్ గుర్తు చేశారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్ పార్టీ అనంతరం జరిగిన నాటి లోకసభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యిందని అన్నారు. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీని తిరిగి భారీ మెజారిటీతో గెలిపించిన సంగతి తెలిసిందేనని, ఈ వాస్తవం మనం మరువకూడదని కేటీఆర్ చెప్పారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ, చిత్తశుద్ధి కాంగ్రెస్ పార్టీకి వుండదనేది గతనెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి రుజువైందని కేటీఆర్ అన్నారు. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలుకోసం కాంగ్రెస్ పార్టీ మీద ఒత్తిడి తెస్తూ తెలంగాణ ప్రజలకోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని, ఈ దిశగా మన మందరం కార్యోన్ముఖులం కావాల్సివుంటుందని పార్టీ నాయకులు, కార్యకర్తలకు కేటీఆర్ సూచించారు.

# హామీలు అమలు చేయకుండా కాలయాపన

ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. "షెడ్యూల్ ప్రకారం చూస్తే వచ్చే మార్చి, ఏప్రిల్ లో పార్లమెంట్ ఎన్నికలు జరగబోతున్నాయి. అంతకంటే ముందే ఫిబ్రవరిలోనే ఎన్నికల కోడ్ వచ్చే అవకాశముంది. ఈ విషయం తెలిసి కూడా దరఖాస్తుల కంప్యూటరీకరణ, క్షేత్రస్థాయి పరిశీలన పేరుతో 6 గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేయడమంటే డ్రామాలాడటమే."అని పేర్కొన్నారు.

## కాలయాపన చేస్తే ప్రజలు సహించరు

వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని వెంకటంపల్లి గ్రామానికి వచ్చిన బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ 6 గ్యారంటీల పేరుతో కాలయాపన చేస్తూ డ్రామాలు చేస్తే ప్రజలు హర్షించరనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

తాము నిర్మాణాత్మకంగా మాట్లాడుతున్నామని, గత ప్రభుత్వం మాదిరిగా అహంకార పూరితంగా వ్యవహరిస్తూ ప్రతి విమర్శలు చేస్తే బీఆర్ఎస్ నేతలకు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

అసలు అప్పుల ఊబిలో కూరుకుపోయిన తెలంగాణను ఎట్లా గట్టెక్కిస్తారో, 6 గ్యారంటీలను ఎట్లా అమలు చేస్తారో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఎందుకంటే ఇప్పటికే ఒక్కో వ్యక్తిపై లక్షన్నర రూపాయల అప్పు భారం మోపారు. వాటినెలా తీరుస్తారు? కొత్త హామీలను ఎలా తీరుస్తారోననే ఆందోళనలో ప్రజలున్నారు. వాటిని నివృత్తి చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. "అట్లాగే గత 10 ఏళ్లలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇయ్యలే. రేషన్ కార్డు ప్రాతిపదికగా 6 గ్యారంటీలను అమలు చేస్తామంటే పేదలకు న్యాయం జరిగే అవకాశం లేదు. ప్రజలకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని, వెంటనే కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నా. "అని చెప్పారు.

## కేంద్రం సాయం కావాలంటే ఎక్కువ మంది ఎంపీల్ని గెలిపించాలి


"అప్పుల బారినుండి తెలంగాణ గట్టెక్కాలన్నా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు నిధులు కావాలన్నా కేంద్ర సాయం అవసరముందని అన్నారు. కేంద్రంలో మళ్లీ రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని అన్ని సర్వే సంస్థలు తేల్చి చెబుతున్నాయి.

అట్లాంటప్పుడు కేంద్రం నుండి అదనపు నిధులు తీసుకురావాలంటే రాష్ట్రం నుండి అత్యదిక మంది ఎంపీలను గెలిపించాల్సిన అవసరం ఉంది. తద్వారా కేంద్రాన్ని మెప్పించి, ఒప్పించి అదనపు నిధులు తీసుకొచ్చే అవకాశముంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రజలంతా రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధికంగా బీజేపీ ఎంపీలను గెలిపించాలని కోరుతున్నా."అని విజప్తి చేశారు.

## మాల్దీవుల అంశంలో భారతీయులకు హ్యాట్సాఫ్

మాల్దివుల అంశాన్ని ప్రస్తావిస్తూ "భారత్ ను, ప్రధాని మోదీ ని దూషిస్తే ఫలితాలు ఎట్లుంటాయో మాల్దివుల ప్రభుత్వానికి రుచి చూపించిన భారతీయులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా భారత్ లో పర్యాటక ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రధాని మోదీ గారు లక్షద్వీప్ కు వెళితే మాల్దివులకు చెందిన ముగ్గురు మంత్రులు ప్రపంచం సిగ్గుపడేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గు చేటు. ఈ నేపథ్యంలో 'బాయ్ కాట్ మాల్దీవ్స్" అంటూ సోషల్ మీడియాలో భారతీయులు పెట్టిన పోస్టు ప్రపంచవ్యాప్తంగా ట్రెండింగ్ అవుతోంది. ఫలితంగా మాల్దీవుల్లోని 8,500 హోటల్లో చేసుకున్న బుకింగులు, 2,500 మంది విమాన టిక్కెట్లను భారతీయులు రద్దు చేసుకున్నారు.

దీనివల్ల మాల్దీవులకు జరుగుతున్న నష్టాన్ని గుర్తించిన ఆ దేశ ప్రభుత్వం ఆ ముగ్గురు మంత్రులను తొలగించి వారి వ్యాఖ్యలు వ్యక్తిగతమని వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది భారత్ ఐక్యతను మాల్దివులకు రుచి చూపించిన భారతీయులకు హ్యాట్సాఫ్ చెబుతున్నా హిందూ ధర్మరక్షణ, దేశ రక్షణ, దేశ ఐక్యత విషయంలో ఇదే పంథాను కొనసాగించాలని ప్రతి ఒక్క భారతీయుడిని కోరుతున్నానన్నారు.




# గుంటూరు కారం మూవీ టిక్కెట్స్ పెంచుకోవచ్చు

మహేష్ బాబు, త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో వస్తున్న 'గుంటూరు కారం' నిత్యం వార్తల్లో వుంటోంది. ఆ సినిమా ప్రీ రిలీజ్ వేడుక జనవరి 6న హైదరాబాదులోని యూసుఫ్ గూడ, పోలీసు గ్రౌండ్స్ లో జరగాల్సి ఉండాగా, ఆ వేడుకకి పోలీసు అధికారుల అనుమతి లేకపోవటంతో రద్దు చేశారు. ఇప్పుడు ఆ వేడుక గుంటూరులో చేపట్టారు. అలాగే ఆ సినిమాకి తెలంగాణ ప్రభుత్వం బెనిఫిట్ షోస్ కి అనుమతి ఇస్తుందా, ఇవ్వదా అనే సందేహం కూడా మహేష్ బాబు అభిమానుల్లో చోటుచేసుకుంది. అయితే తెలంగాణ ప్రభుత్వం ఒక జీఓ ని విడుదల చేసింది. అందులో 'గుంటూరు కారం' సినిమాకి మొదటి వారం టికెట్ ధరలు పెంపునకు అనుమతి ఇచ్చినట్టుగా పేర్కొంది. మల్టీప్లెక్స్ లో రూ. 100 రూపాయలు, సింగిల్ థియేటర్స్ లో రూ. 65 రూపాయలు పెంచుకోవచ్చని ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టుగా ఆ జీవోలో వుంది. అలాగే ఈ సినిమా విడుదలైన అన్ని థియేటర్స్ లో ఒక ఉదయం 4 గంటల నుండి ఆటలు వేసుకోవచ్చు అని ప్రభుత్వం జీవోలో చెప్పింది. ఈ అదనపు ఆట మొదటి వారానికి మాత్రమే వర్తిస్తుందని చెప్పింది.

# 17న సురేశ్ గోపి కూతురు పెళ్లి

## - హాజరు కానున్న ప్రధాని మోడీ



మలయాళం నటుడు, రాజ్యసభ మాజీ ఎంపీ సురేశ్ గోపి కూతురు భాగ్య పెళ్లి ఈ నెల 17వ తేదీన జరగనున్నది. ఆ వివాహానికి ప్రధాని నరేంద్ర మోదీ హాజరుకానున్నారు. గురువయూర్ ఆలయంలో ఆ పెళ్లి జరగనున్నది. ఆ రోజు ఉదయం 8 గంటలకు గుడిలో దైవ దర్శనం తర్వాత ప్రధాని మోదీ అక్కడే జరగనున్న వివాహ వేడుకలో పాల్గొంటారు. ఆ తర్వాత ఆయన మళ్లీ కొచ్చి చేరుకుంటారు. ఇప్పటికే ఆలయం వద్ద సెక్యూర్టీ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. హోంశాఖ మంత్రి అమిత్ షా కూడా ఆ రోజున పెళ్లికి వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అమిత్ షా రాకపై కన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత పూర్తి స్థాయిలో సెక్యూర్టీ ఏర్పాట్లు జరగనున్నట్లు అధికారులు చెప్పారు. త్రిసూర్ నియోజకవర్గం నుంచి బీజేపీ ఎంపీగా నటుడు సురేశ్ గోపి ఈసారి బరిలోకి దిగే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. సురేశ్ గోపి కూతురు భాగ్య.. వ్యాపారవేత్త శ్రేయాస్ మోహన్‌ను గురువాయూర్ ఆలయంలో పెళ్లి చేసుకోనున్నది. జనవరి 20వ తేదీన తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంలో రిసెప్షన్ జరుగుతుంది.

# బర్త్‌డే అంటేనే భయమేస్తోంది

## మరణించిన అభిమానుల కుటుంబాలకు యశ్ పరామర్శ



పాన్ ఇండియా స్టార్ యశ్ పుట్టినరోజు రోజు సందర్భంగా సోమవారం కటౌట్లు కడుతూ కరెంట్ షాక్ తగిలి ముగ్గురు అభిమానులు మృతి చెందడంపై నటుడు యశ్ తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. అసలు బర్త్‌డే అంటేనే భయమేస్తోందిన వ్యా÷-యానించాడు. ఈ క్రమంలో మృతుల కుటుంబాలను యశ్ ఓదార్చారు. షూటింగ్ పనులతో బిజీగా ఉన్న అయన ఈ సంఘటన గురించి తెలియగానే ప్రత్యేక విమానంలో హుబ్లీకి వచ్చి ఆపై కారులో గదగ్ జిల్లాలోని సురంగి గ్రామానికి చేరుకున్నారు. చనిపోయిన యువకుల కుటుంబాలను చూసి చలించిపోయారు. స్వయంగా బాధితుల ఇంటికి వెళ్లి పరామర్శించారు. వారికి కుటుంబానికి అండగా ఉంటానని మాటిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 'రాష్ట్రంలో మళ్లీ కోవిడ్ కేసులు పెరుగుతున్నాయని వార్తలు వస్తుండటంతో నేను ఈసారి పుట్టినరోజు వేడుకలు చేసుకోకూడదని నిర్ణయించుకున్నా. ఇదే విషయాన్ని నాలుగు రోజుల ముందే అభిమానులకు తెలియజేశా. నన్ను కలిసేందుకు ఎవరూ రావొద్దని చెప్పాను. ఈ ప్రమాదంలో ముగ్గురు యువకులు మరణించారంటే నాకు చాలా బాధగా ఉంది. చేతికి వచ్చిన బిడ్డలు ఇక తిరిగిరారని తెలిస్తే ఆ కుటుంబ పరిస్థితి ఎలా ఉంటుందో నాకు తెలుసు. ఆ యువకుల కుటుంబానికి ఏది అవసరమో అది నేను చేస్తాను. ఆ తల్లిదండ్రులకు ఎంత నష్టపరిహారం ఇచ్చినా వారి పిల్లలు తిరిగిరారు. కానీ ఆ కుటుంబాల కోసం ఎప్పటికీ నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. 'ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయనే నా పుట్టినరోజున బ్యానర్లు, కటౌట్లు పెట్టడం మానేయాలి ఎన్నో సార్లు కోరాను. నాపై ప్రేమను చూపించాలంటే మీ భవిష్యత్తు కోసం ఏదైనా చేసుకోండి. నేను ఇక్కడకు వచ్చేటప్పుడు కూడా కొందరు బైకులపై వేగంగా నా కారును ఫాలో అయ్యారు. దయచేసి అలా చేయకండి. ప్రమాదాలు జరుగుతున్నాయి కాబట్టే నాకు పుట్టినరోజు వస్తోందంటేనే భయమేస్తోంది. నేను మిమ్మల్ని చేతులు జోడించి అడుగుతున్నా.. ఇలాంటి పనులు మరోసారి చేయకండి. ఇక నుంచైనా ఇలాంటి ప్లెక్సీలు కట్టడం వంటి పనులు వదిలేయండి. ఇంత ప్రమాదకరమైన ప్రేమను తెలపడం ఎవరికీ ఇష్టం ఉండదు' అని యశ చెప్పారు. ఈ ఘటనలో గాయాలపాలైన మరో ముగ్గురిని ఆస్పత్రిలో కలిసి మాట్లాడారు.

# మహానటి విడుదలైన రోజే కల్కి

## ఖారు చేసిన మూవీ మేకర్స్

రెబల్ స్టార్ ప్రభాస్ కథానాయకుడిగా రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ అండ్ ఫాంటసీ యాక్షన్ ఫిల్మ్ 'కల్కి 2989 ఏడీ' విడుదల తేదీ ఖరారు చేశారని తెలిసింది. మెగాస్టార్ చిరంజీవి క్లాసిక్ ఫిల్మ్ రిలీజ్ రోజే ఆ సినిమా థియేటర్లలోకి రానుందని సమాచారం. మే 9, 2024లో 'కల్కి' సినిమాను విడుదల చేయడానికి నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ సన్నాహాలు చేస్తోందని ఫిల్మ్ నగర్ సన్నిహిత వర్గాలు తెలిపాయి. ఆ రోజే ఎందుకు? స్పెషాలిటీ ఏమిటి? అంటే... చిరంజీవి, శ్రీదేవి జంటగా వైజయంతి మూవీస్ ప్రొడ్యూస్ చేసిన 'జగదేక వీరుడు అతిలోక సుందరి' ఆ రోజే విడుదల అయ్యింది. మే 9కి, 'కల్కి' సినిమాకు మరొక అనుబంధం ఏమిటంటే... దర్శకుడు నాగ్ అశ్విన్. ఆయన దర్శకత్వం వహించిన సావిత్రి బయోపిక్ 'మహానటి' విడుదలైనది కూడా ఆ రోజే. వైజయంతి మూవీస్ సమర్పణలో స్వప్న సినిమా పతాకంపై అశ్వినీదత్ కుమార్తెలు స్వప్న దత్, ప్రియాంక దత్ ఆ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. దర్శక, నిర్మాతలకు బాగా కలిసి వచ్చిన రోజు కావడంతో మే 9న 'కల్కి'ని కూడా విడుదల చేయాలని డిసైడ్ అయ్యారని తెలిసింది. మహానటి' తర్వాత నాగ్ అశ్విన్ దర్శకత్వం వహిస్తున్న సినిమా 'కల్కి 2989 ఏడీ'. ఈ చిత్రాన్ని రూ. 400 కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కిస్తున్నట్లు టాలీవుడ్ టాక్. తొలుత ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలని ప్లాన్ చేశారు. అయితే... ప్రభాస్ 'సలార్' డిసెంబర్ 23న థియేటర్లలోకి వచ్చింది. ఆ సినిమా విడుదల తేదీ వెల్లడించిన సమయంలో సంక్రాంతికి విడుదల కాదని ప్రేక్షకులకు సైతం అర్థమైంది. వేసవిలో విడుదల చేయడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. 'కల్కి' సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ బ్యూటీ దీపిక పదుకోన్ కథానాయికగా నటిస్తున్నారు. ప్రభాస్, దీపిక జంటగా నటిస్తున్న తొలి చిత్రమిది. తెలుగులో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ సరసన 'లోఫర్'... హిందీలో 'ఎంఎస్ ధోని', 'బాఘీ 2', 'భారత్', 'ఏక్ విలన్ రిటర్న్స్' సినిమాలు చేసిన దిశా పటానీ కీలక పాత్ర చేస్తున్నారు. ఆమెది సెకండ్ హీరోయిన్ రోల్ అని టాక్. భారతీయ చిత్ర పరిశ్రమలో లెజెండరీ హీరోలు బిగ్ బి అమితాబ్ బచ్చన్, లోక నాయకుడు కమల్ హాసన్ సైతం 'కల్కి 2989 ఏడీ' సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హాసన్ విలన్ రోల్ చేస్తున్నారని సమాచారం. అయితే... ఆ విషయాన్ని చిత్ర బృందం అధికారికంగా వెల్లడించలేదు.






# డెవిల్ కలెక్షన్స్ వీక్

నందమూరి కళ్యాణ్ రామ్ సినిమా 'డెవిల్' గతనెల విడుదలైంది. ఈ సినిమాకి చెప్పుకోదగ్గ రివ్యూస్ మాత్రం రాలేదనే చెప్పాలి. ఈ సినిమా కొంచెం వివాదంలో కూడా వుండింది. సంక్రాంతికి కొత్త సినిమాలు విడుదలవుతుండంతో ఇక డెవిల్‌కు కలెక్షన్లు కష్టమేనని అంటున్నారు. ముందుగా నవీన్ మేడారం ఈ సినిమాకి దర్శకుడు, కానీ మధ్యలో ఈ సినిమాకి తనే దర్శకత్వం చేశానని నిర్మాత అభిషేక్ నామ చెప్పారు. అందుకని దర్శకుడిగా అభిషేక్ నామ పేరు వేసుకున్నారు. ఈ సినిమా విడుదలకి ముందు రోజు నవీన్ మేడారం ఈ 'డెవిల్' సినిమా గురించి ఒక పెద్ద లేఖని తన సామజిక మాధ్యమంలో పెట్టారు కూడా. ఇలా ఒక వివాదంలో విడుదలైన ఈ సినిమా కథ 1945 సంవత్సరం ప్రాంతంలో జరిగిన కథ. ఈ సినిమాకి నిర్మాత అభిషేక్ నామ చాలా ఖర్చు పెట్టారని పరిశ్రమలో ఒక టాక్ నడుస్తోంది. సుమారు రూ. 40 కోట్లకి పైగానే ఖర్చు పెట్టారని అంటున్నారు, మరి అది ఎంతవరకు నిజమనేది నిర్మాతకు తెలియాలి. కానీ ఇది పీరియడ్ డ్రామా కథ కాబట్టి, ఒక్కో సన్నివేశం చూస్తూ ఉంటే ఈ సినిమాకి బాగానే ఖర్చు పెట్టినట్టుగా కనపడుతోంది. కళ్యాణ్ రామ్ పక్కన సంయుక్త కథానాయికగా నటించగా, ఇందులో మాళవిక నాయర్ ఇంకో ముఖ్య పాత్రలో కనపడింది. కళ్యాణ్ రామ్ ఒక గూఢచారిగా నటించిన ఈ సినిమాలో ఇంకా చాలామంది నటీనటులు కనపడతారు. అయితే వారం రోజులకి ఈ సినిమా షేర్ రూ. 10 కోట్లు మాత్రమే కలెక్టు చేసిందని, ఇంకా రూ. 10 కోట్లకి పైగా వస్తేనే ఈ సినిమాకి బ్రేక్ ఈవెన్ అవుతుందని ట్రేడ్ అనలిస్ట్లు అంటున్నారు. అయితే అది చాలా కష్టమని కూడా చెపుతున్నారు.

# 'నా సామిరంగ' నుంచి ట్రైలర్ రిలీజ్!

నాగార్జున మొదటి నుంచి కూడా చాలామంది కొత్త దర్శకులను పరిచయం చేస్తూ వచ్చారు. తన తాజా చిత్రమైన 'నా సామిరంగ'తో కూడా ఆయన విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్ పై ఈ సినిమా నిర్మితమైంది. ఈ సినిమాను సంక్రాంతికి విడుదల చేయాలనే బలమైన సంకల్పంతో నాగార్జున ముందుకు వెళ్లారు. అలా ఈ నెల 5వ తేదీనే ఈ సినిమా షూటింగును పూర్తిచేసుకుంది. సంక్రాంతి కానుకగా ఈ సినిమాను ఈ నెల 14వ తేదీన విడుదల చేయనున్నారు. ఆ దిశగానే ప్రమోషన్స్ ను సాగిస్తున్నారు. అందులో భాగంగా కొంతసేపటి క్రితం ఈ సినిమా నుంచి ఒక ట్రైలర్ ను విడుదల చేశారు. లవ్ .. రొమాన్స్ .. యాక్షన్ .. ఎమోషన్ నేపథ్యంలోని సన్నివేశాలపై కట్ చేసిన ట్రైలర్ ఇంట్రెస్టింగ్ గా ఉంది. దాదాపు ప్రధానమైన పాత్రలన్నీ కవర్ చేశారు. గ్రామీణ నేపథ్యంలోని రాజకీయాలు .. అల్లర్లు .. జాతర సమయంలో జరిగే గొడవలు .. సరసాలు .. ఇలా అన్ని అంశాలతో నడిచే కథ ఇది. వీటన్నింటినీ ట్రైలర్ లో కవర్ చేశారు. గతంలో తమ కాంబినేషన్లో .. గ్రామీణ వాతావరణంలో వచ్చిన 'ప్రెసిడెంట్ గారి పెళ్ళాం' మాదిరిగానే ఈ సినిమా కూడా పెద్ద హిట్ అవుతుందని కీరవాణి చెప్పడం విశేషం. నాగార్జున సరసన ఆషిక రంగనాథ్ మెరవనుండగా, అల్లరి నరేశ్ .. రాజ్ తరుణ్ ముఖ్యమైన పాత్రలలో కనిపించనున్నారు.




# గొల్ల ముత్యాలు బాయిలో
# అక్రమ నిర్మాణాలపై చర్యలు ఏవి.?

- పత్రికలో కథనాలు వచ్చిన స్పందించని ఏసిపి గిరిరాజ్, జెడ్ సి పంకజ
- లంచాలకే ప్రాధాన్యత నిబంధనలు గాలికేనా.?
- న్యాక్ ఇంజనీర్లు లంచాలు తీసుకొని నోటీసులు మరిచారా.?




ప్రజాప్రశ్న
గొల్ల ముత్యాలు బాయిలో
అక్రమ నిర్మాణాల జోరు







**నాచారం (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అవినీతి అధికారులు తమ అవినీతికి సత్తి పలుకుతుంటే కాప్రా సర్కిల్ పరిధిలో విధులు నిర్వహించే అధికారులు మాత్రం తమ అవినీతికి అక్రమాలకు అర్ఘ్యం పోస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికారులు, సిబ్బంది లంచగొండితనం అంతా ఇంతా కాదు అన్నట్లుగా కాప్రా సర్కిల్ మారింది. అవినీతి అక్రమాల వ్యవహారం ఉన్నత అధికారులు సైతం అవినీతికి పాల్పడడంతో అక్రమ నిర్మాణాలపై పలు పత్రికలలో కథనాలు వచ్చిన చర్యలు తీసుకోలేని దుస్థితి నెలకొన్నది. అక్రమ నిర్మాణాలు ఈ డివిజన్లో సదా మామూలే. సాక్షాత్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ పంకజా దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాచారం డివిజన్ పరిధిలోని గొల్ల ముత్యాలు బావి వద్ద అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయని పత్రికలో కథనాలు వచ్చిన ఇప్పటివరకు టౌన్ ప్లానింగ్ అధికారులు సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వెనుక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వెనుక ప్రజా ప్రతినిధులు, ఉన్నత అధికారులు ఉండడంతో ఫిర్యాదులు కూడా పట్టించుకోలేదని కనీసం నోటీసులు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులే అవినీతి అక్రమాలకు పాల్పడితే ఇక ఎవరు చర్యలు తీసుకోవాలో అర్థం కాని పరిస్థితి. ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని అధికారుల, సిబ్బంది తమ జేబుల్లో నింపుకొంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని న్యాక్ ఇంజనీర్లు ఎలాంటి విధులు నిర్వహించడం లేదని అక్రమ నిర్మాణాలకు నోటీసులు కూడా ఇవ్వకుండా సెటిల్మెంట్లు చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. జిహెచ్ఎంసి పరిధిలో న్యాక్ ఇంజనీర్ల అవసరం ఎలాంటిది లేదని వాళ్లు కాలక్షేపానికి తప్ప విధులు నిర్వహించడానికి ఉపయోగం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లను పూర్తిగా తొలగించాలని వాళ్ల వల్ల ప్రభుత్వానికి ఎలాంటి ఉపయోగం లేకపోగా జీతాల భారం అవుతుందని అవినీతి పెరిగిపోతుందన్న విమర్శలు ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు పూర్తి సమయం డ్యూటీ లేక ఖాళీగా ఉంటూ మొబైల్ ఫోన్లో కాలక్షేపం చేస్తున్నారని కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా వీళ్లు ఇద్దరూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహించడం జిహెచ్ఎంసి పరిధిలో సర్వసాధారణంగా మారింది. జిహెచ్ఎంసిల్లో పనిచేసే వీళ్లను పూర్తిస్థాయిలో రాష్ట్రంలో గ్రామాలకు పంపిస్తే జిహెచ్ఎంసి పరిధిలో అవినీతి అక్రమాలు కొంతమేర కట్టడి కావచ్చు అన్న సూచనలు ఉన్నాయి. ఇక అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకునే దిక్కుమొక్కు లేకుండా పోయింది. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# బేటి బచావో
# బేటి పడావో
## ఆడపిల్లే మన ఇంటిదీపం




**దర్పల్లీ(ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా దర్పల్లీ మండల కేంద్రంలో గల రైతువేదిక నందు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో బేటి బచావో భేటీ పడావో అంశం పైన వాటి లక్ష్యాల పైన ఫ్రంట్ లైన్ వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్, ఏఎన్ఎం, వీ ఓ అధ్యక్షురాలకు ఓరియంటేషన్ అండ్ సెన్సిటైజేషన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెల్త్ డిపార్ట్మెంట్ డిస్టిక్ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వివరించడం జరిగింది. జిల్లా మహిళ సాధికారత కేంద్రమ్ జిల్లా సమన్వయకర్త స్వప్న మాట్లాడుతూ బిబిబి లక్ష్యాల గురించి వివరించారు. ఐ.సి.డి. యస్ సూపర్వైజర్లు బుజ్జీ , సరిత , పోషణ్ అభియాన్ రాంబాబు, ఐకేపీ ఏపీఎం సునీత , పి యచ్ ఇ మేరీ , సిబ్బంది సౌమ్య, కవిత తదితరులు పాల్గొన్నారు.

## రెండు మోటార్ సైకిల్ డి ఒకరు (మృతి)



**ఇందల్వాయి (ప్రశ్నన్యూస్)** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలకేంద్రం కు చెందిన కుమ్మరి రాజేందర్ ఇంటి నుండి పొలం వద్దకు వెళుతుండగా మూల మలుపు వద్ద గండి తండా నుండి స్టేషన్ వస్తున్న బైక్ ఎదురు ఎదురుగా ఢీకొనడంతో కుమ్మరి రాజశేఖర్ అనే యువకుడు, ఎదురెదురుగా వస్తున్న మోటార్ సైకిల్లు డి ఒకరు స్పాట్లో మృతి సంఘటన స్థలానికి చేరుకున్న కుటుంబ సభ్యులు. మృతి చెందిన కొడుకు గురించి తల్లిరోధనా అక్కడ ఉన్న వారి గుండెలు కల్ చేస్తున్నాయి కొన్ని నీళ్లు పోయండి నా కొడుకు ఊపిరి ఉంటుంది అంటూ ఏడుస్తూ ఉంటే అక్కడ ఉన్నవారు కన్నీళ్లు పెట్టుకున్నారు. గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. అంబులెన్స్ వచ్చి చూడగా యువకుడు మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు.

# దర్జాగా అక్రమార్కుల కబ్జాపర్వం

- మక్త చెరువు మాయం
- కబ్జాల పూర్ గా మారిన మియాపూర్
- కబ్జా కోరుల చేతిలో మాయమైన మక్త చెరువు
- కన్ను పడిందా ఖతం చేయడమే వారి పని
- రూ. 4 కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతం
- శేరిలింగంపల్లి మండలంలో కనుమరుగవుతున్న ప్రభుత్వ స్థలాలు,పార్కులు
- తమకేమీ పట్టనట్లుగా జిహెచ్ఎంసి అధికారులు
- చోద్యం చూస్తున్న రెవెన్యూ అధికారులు
- పత్తలేని ఇరిగేషన్ అధికారులు




ప్రజాప్రశ్న
అక్రమ నిర్మాణాలకు
కేరాఫ్ అడ్రస్ శేరిలింగంపల్లి



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోనే హైదరాబాద్ మహానగరంలో కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ గా శేరిలింగంపల్లి నిలుస్తుంది. నవ్విపోదురుగాక...నాకేమి సిగ్గు అన్నట్లుగా కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలు, పార్క్ స్థలాలు, ప్రైవేటు స్థలాలు ఏవైనా సరే అధికారపక్షం అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. నిత్యం శేరిలింగంపల్లి పరిధిలో ఎదో చోట ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురవుతూనే ఉన్నాయి. వెలుగులోకి వచ్చిన వార్తలతో అధికారులు చర్యలు తీసుకుంటున్నామంటూ చేతులు దులుపుకోవడంతోనే సరిపోతుండటంతో శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాలు కనుమరుగైపోతున్న దుస్థితి ఏర్పడింది. దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా.. లేవా అని ఆరా తీసే పంచాయతీ అధికారులు ఎఫ్టీఎల్లో అక్రమ నిర్మాణాలు జరగుతున్నా పట్టించుకోవడం లేదు. అడుగు ప్రభుత్వ భూమి కబ్జా అయితేనే ఆగమాగమయ్యే అధికారులు తమ కార్యాలయం ముందు దాదాపు రెండు కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాత్రం చూస్తు ఉంటడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కీసరలోని మండలంలోని చాకరి కుంట కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకుంది. సుమారు కోట్ల విలువైన భూమి అన్యాక్రాంతమవుతోంది. అక్రమ నిర్మాణాలు పుట్టగొడుల్లా వెలుస్తున్నాయి. అన్ని డాక్యుమెంట్స్ ఉండి సొంత స్థలంలో ఇళ్లు కట్టుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా..లేవా అని ఆరా తీసే అధికారులు ఎఫ్టీఎల్లో అక్రమ నిర్మాణాలు జరగుతున్నా పట్టించుకోవడం లేదు.అడుగు ప్రభుత్వ భూమి కబ్జా అయితేనే ఆగమాగమయ్యే అధికారులు శేరిలింగంపల్లి మండలంలోని మక్త మహబూబ్ పేట్ దాదాపు రెండు 4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాత్రం చూస్తు ఉంటడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. శేరిలింగంపల్లి మండలంలోని మక్త చెరువు కబ్జాదారుల కబంధహస్తాల్లో చిక్కుకుంది. 4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమవుతోంది. ఇళ్లు లేని నిరుపేదలు డబుల్ బెడ్రూం ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని నిరీక్షిస్తుంటే.. మరో పక్క అక్రమార్కులు ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారు. మమల్ని ఎవ్వరు ఏమీ చేయలేరనే ధీమాతో అక్రమార్కులు విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు. గజం జాగను అక్రమిస్తేనే ఆగ్రహించే రెవెన్యూ అధికారులు,దాదాపు 500 గజాల స్థలం రూ.4 కోట్ల విలువైన భూమి ఆన్యాక్రాంతం అవుతుంటే రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారు. శేరిలింగంపల్లి మండల కేంద్రం మక్త మహబూబ్ పేట్ 121 సర్వే నెంబర్ లో సుమారు 24 ఎకరాల్లో మక్త చెరువు విస్తరించి ఉంది. అది కాస్త కబ్జా లతో కుచించుకుపోయి నేడు15 ఎకరాలు మాత్రమే మిగిలింది. గతంలో ఈ చెరువులో గ్రామానికి చెందిన రజకులు దోబీఘాట్ ఏర్పాటు చేసుకొని జీవనం సాగించేవారు. రానురాను చెరువులో నీరు కలుషితం కావడంతో రజకులు బోరు వేసుకొని కొంత కాలం బట్టలు ఉతికారు. అ దోభీఘాట్ కూడా శిథిలావస్థకు చేరుకుంది. ఇటీవల ఎన్నికల నిర్వహణలో అధికార యంత్రంగా నిమగ్నంమై ఉండడంతో కొంత మంది అక్రమార్కులు ఇదే ఆదునుగా భావించి చెరువును కబ్జా చేశారు. చెరువు ఎఫ్టీఎల్ పరిధిలోని స్థలంలో భారీ నిర్మాణాన్ని చేపట్టారు. ఈ అక్రమ నిర్మాణాలను స్థానికులు అడ్డుకోగా కబ్జాదారులు వారిపై దౌర్జన్యానికి పాల్పడారు. ఈ విషయాన్ని స్థానిక నాయకుల దృష్టికి తీసుకెళ్లగా వారు కూడా కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారని వాపోతున్నారు. ఈ తతంగమంతా అధికార పార్టీ నాయకుల కనుసన్నల్లో జరుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ అధికారుల కళ్ల ముందే చెరువు కుంట ఎఫ్టీఎల్ ఆన్యాక్రాంతం అవుతుంటే అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. అడుగు ప్రభుత్వ భూమి కబ్జా అయితేనే ఆగమాగమయ్యే అధికారులు దాదాపు నాలుగు కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా అయితే మాత్రం చూస్తు ఉంటడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఎఫ్టీఎల్లో నిర్మాణాలు చేపడుతుంటే తమకేం పట్టనట్టు రెవెన్యూ, జిహెచ్ఎంసి,అధికారులు వ్యవహరిస్తుంటడంతో పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దస్తావేజులు ఉండి, సొంత స్థలంలో ఇళ్లు కంటుకుంటేనే మీకు అనుమతులు ఉన్నాయా లేవా అని ఆరా తీసే అధికారులు ఎఫ్టీఎల్ భూమిలో నిర్మాణాలు చేపడితే ఎందుకు మౌనం పాటిస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు వాపోతున్నారు. అదే విధంగా చెరువు శిఖం,నాలాల వద్ద నిర్మాణాలు చేపడితే కూల్చివేసే ఇరిగేషన్ అధికారులు చెరువు కుంట ఎఫ్టీఎల్ పరిధిలో పెద్ద ఎత్తున నిర్మాణాలు జరిగితే సంబంధిత అధికారులు పత్తాలేకుండా పోయారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అధికారుల నిర్లక్ష్యం...!

అధికారుల నిర్లక్ష్యంతో ఎఫ్టీఎల్లో అక్రమ నిర్మాణాలు జరిగాయని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. కోట్ల రూపాయాల విలువ చేసే భూమిని కబ్జా చేసి దర్జాగా అక్రమార్కులు నివాసం ఉంటుంటే రెవెన్యూ అధికారులు,జిహెచ్ఎంసి అధికారులు,ఇరిగేషన్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారులు తమ భాద్యతను సక్రమంగా నిర్వహించి ఉంటే కళ్ల ముందు జరుగుతున్న చెరువు కబ్జాను అడ్డుకునేవారని గ్రామస్థులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### రాజకీయ నాయకుల అండదండలు

మక్త చెరువు కబ్జా చేసిన అక్రమార్కులకు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని, నిర్మాణాల వెనుక రాజకీయ నాయకుల ప్రమేయం ఉందని గ్రామస్థులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. కేవలం ఓట్ల రాజకీయం కోసమే స్థానిక నాయకులు కబ్జా దారులపై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. మక్త చెరువు ఎఫ్టీఎల్లో ఆక్రమణదారులు దర్జా గా కబ్జా చేసి నిర్మాణాలు చేస్తుంటే ప్రజా ప్రతినిధులకు కనపడటం లేదా అని గ్రామస్థులు స్థానిక నాయకులను ప్రశ్నించి నిలదీస్తున్నారు. ఓట్ల కోసం కాకుండా,ఎఫ్టీఎల్ స్థలాలను, ప్రభుత్వ భూములను కాపాడే విషయంలో స్థానిక ప్రజాప్రతినిధులు,నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588